స్థాపించిన 1920 అక్షర్ నెం. ఎ- 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

నంపుటి 16 నంచిక 78 హైదరాబాద్ 23-3-1963 శనివారము 4 పేజీలు 7 నయాపైసలు

విస్తృతంగా పైలెట్ల శిక్షణకై స్కీము

న్యూఢిల్లీ, మార్చి 22: భారత విమాన దళానికి అవసరమైన పైలట్ల శిక్షణకై కేంద్ర ప్రభుత్వం ఒక ఎమర్జెన్సీ స్కీమును సిద్ధంచేసింది. ఈ స్కీము పై నామండి విమానచాలక ప్రమాణాన్ని ఎదుర్కొనడానికి మన దేశం అయత్తమవడంలో తోడ్పడగలదు. పైలట్లకై రెక్రూటు చేసుకున్నవారి శక్తి సామర్థ్యాలను ఉత్సాహాన్ని పరిశీలించి భారత విమాన దళంలో చేరుగా చేర్చుటకేందుకు అవసరమైన ప్రాథమిక శిక్షణ ఈ స్కీముద్వారా ఇవ్వబడుతుంది. ఈ నిమిత్తమై ఢిల్లీ బొంబాయి మద్రాసు జామ్నూర్ జాగ్నూర్ లలో ఫ్లయింగ్ క్లబ్‌లు ఏర్పరచబడినవి.

విదేశాలకు రు. 11 కోట్ల యంత్రసామాగ్రి ఎగుమతి

న్యూఢిల్లీ, మార్చి 22: 1962 లో రు. 11 కోట్ల విలువగల యంత్ర సామాగ్రి ఇంజనీరింగ్ ఉత్పత్తులు ఎగుమతి చేయబడినవి. ఇవి అంతకుక్రితం సంవత్సరం చేయబడిన ఎగుమతులకన్నా 30 శాతం అధికం. అంతర్జాతీయ వాణిజ్యమంత్రి శ్రీ సుముఖాయిసా లోకసభలో డా॥ సింఘవిచేసినప్రశ్నకు సమాధానమిస్తూ పైసమాచారాన్ని తెలిపారు. 1958 లో మనఎగుమతులు రు. 15 నుండి 16కోట్లకు పెరుగవచ్చన్నారు. ఎగుమతిచేయబడు సామాగ్రిలో ఉక్కు ఇనుము పోత యంత్రాలు డీసెల్ ఇంజన్లు పవర్ పంపులు వ్యవసాయ కుల శకటాలు విద్యుచ్ఛక్తి పంపాలు కుట్టు మిషన్లు ఉన్నాయి.

రక్షణావసరాలకై జైళ్ల పరిశ్రమల పునర్నిర్మాణం

నిర్మాణాలు, పునరావాస కల్పన మంత్రిత్వ శాఖలలో ఖర్చు తగ్గింపు

ముందు సంవత్సరం రూ. 15 లక్షలకు పైగా ఆదా కాగలదని అంచనా

న్యూఢిల్లీ, మార్చి 22

కేంద్ర నిర్మాణాలు, గృహాలు, పునరావాస కల్పన మంత్రిత్వశాఖలలో పరిపాలనా సంబంధమైన విషయాల్లో ఖర్చును తగ్గించటం ఫలితంగా 1963-64 లో రూ. 15.40 లక్షలు, 1962-63 లో రూ. 2.65 లక్షలు ఆదా కాగలదు.

ఇంతేగాక నిబ్బందిఖర్చును తగ్గించటం వలన, కాగితాలు, బైండింగు, అచ్చుపనులు మొదలయిన ఖర్చులను తగ్గించడంవలన ఈ మంత్రిత్వశాఖ ప్రతి సంవత్సరం రూ. 11.5 లక్షలు ఆదా చేయగలదని తలుస్తున్నారు.

కలకత్తాలోని పునరావాస కల్పన శాఖ తాలూకు సచివాలయ విభాగాన్ని మూసేయటం మూలకంగాను, ఈ శాఖను పునర్వ్యవస్థీకరించటానికి తీసుకోబడిన ఇతర చర్యల వలన, ఈ యేడు రూ. 2.64 లక్షలు, రాబోవు ఆర్థిక సంవత్సరంలో రూ. 7.5 లక్షలు ఆదా కాగలదు. పునరావాస కల్పన శాఖ తాలూకు పశ్చాద్దేశ ఆఫీసులలో ఖర్చును తగ్గించటానికి తీసుకోబడిన ఇతర చర్యలవలన 1962-63 లో రూ. 2.81 లక్షలు, 1963-64 లో రూ. 10 లక్షలు ఆదా కాగలదని అంచనా.

నిర్మాణాలు, గృహాల శాఖలో నిబ్బందిని తగ్గించటానికి వీలుందని, దీనివలన సంవత్సరానికి రూ॥ 1.5 లక్షలు ఆదా కాగలదని, ఈ శాఖ కార్యకలాపాల సమీక్షవలన తెలిసింది.

ప్రభుత్వప్రచురణలు, మేగజైన్లను తగ్గించటరివలన కాగితము వాడకము తగ్గటం మూలాన ప్రతి సంవత్సరము రూ॥ 2 లక్షల దాకా ఆదా కాగలదని తలంచారు.

ప్రమాణపూర్వకమయిన మొత్తం 11800 ఫారాలలోను 7300 పైగా ఫారాలను, మెట్రిక్ పైబలలోకి మార్చటానికి రివైజ్ చేశారు. దీనివలన కాగితము వాడకం తగ్గుతుంది. ఈ రివిజన్ వలన కాగితము, అచ్చువని, బైండింగ్ పనులకు ఖర్చు తగ్గి అందు మూలకంగా ప్రతి సంవత్సరం సుమారు రూ॥ 10 లక్షలు ఆదా కావటానికి వీలుంది.

ఇంజినీరింగు విద్యార్థులకు తాత్కాలిక కమిషన్లు

ఎన్నిక బృందాలచే కళాశాలల సందర్శన

న్యూఢిల్లీ, మార్చి 22

ఇంజినీరింగు దళారి, సిగ్నల్సు, ఇ.ఎం.ఇ. దళాలలో తాత్కాలిక షార్టు సర్వీస్ రిక్రూటర్ కమిషన్లనుమంజూరు చేయటానికని తగిన విద్యార్థులను ఎన్నికచేయటానికై సీనియర్ సేనా అధికారులతో కూడిన బృందాలు దేశములోని ఇంజినీరింగ్ కళాశాలలను, యితర సంస్థలను కొద్ది కాలములో దర్శించ నున్నాయని రక్షణ మంత్రిత్వశాఖ ఒక పత్రికటన చేసింది.

ఎన్నిక చేయబడిన విద్యార్థులకు వారి చదువు ఆఖరి సంవత్సరంలోను, లేదా భారత సైనిక దళములో శిక్షణ పొందుతున్న కాలములోను 2వ లెఫ్టినెంట్ హోదాలో తాత్కాలికపొర్టు సర్వీస్ రిక్రూటర్ కమిషన్ మంజూరు చేయబడతాయి. శిక్షణ విజయవంతముగా పూర్తయిన తర్వాత వారికి ఐదుసంవత్సరాలకు షార్టుసర్వీసు రిక్రూటర్ కమిషన్లు ఆఖరికి మంజూరుచేస్తారు. షార్టుసర్వీసు రిక్రూటర్ కమిషన్ల అంతానయిన్న ఐదే శాశ్వత కమిషన్లను రెండు సంవత్సరాల తరువాత వారికి మంజూరు చేయబడతాయి. ఇవి నిమిత్తమై ఢిల్లీ లో వారికి ఇంటర్వ్యూ జరుగుతుంది.

ప్లాస్టిక్ ప్రెయిన్

జాన్, మార్చి 22

గత కొన్ని నెలల నుంచి పల్నిముజఫ్ఫర్‌నగర్‌లోకలోన్-లెవన్ కుమన్ నగరాల మధ్య ప్లాస్టిక్ డీజెల్ కార్లు పనిచేస్తున్నాయి. దీనిలో అడుగు చక్రంచక్రాలు తప్ప మిగిలిన భాగాలన్నీ ప్లాస్టిక్‌తో తయారు చేశారు. ఇది ఇదివరకటికంటే నూటికి 50 వంతులు బరువు తక్కువ. దీనిలో సమతోష్ణపు ఏర్పాట్లన్నీ ఉన్నాయి. (గ్లోబల్)

విమానబలం మరియు రక్షణఉత్పత్తి అవసరాలు

మాసాంతంలో విదేశీబృందాల నుండినివేదికలు అందగల అవకాశం

న్యూఢిల్లీ మార్చి 22

భారత విమానబలాన్ని పటిష్టం చేసేందుకై అమెరికా జామన్ వెల్త్ విమాన రక్షణబృందం నిర్దేశిస్తున్న నివేదిక ఈవేళాఖరులోగా భారత ప్రభుత్వానికి అందగలదని అభిజ్ఞ వర్గాలద్వారా తెలుస్తున్నది.

భారత రక్షణఉత్పత్తి అవసరాలను రుదింపువేసిన అమెరికా బృందం నివేదిక గూడా త్వరలో భారతప్రభుత్వానికి అందగలదు.

యు.పి. విధానసభలో గందరగోళ స్థితి

22 మంది సోషలిస్టు సభ్యుల గెంటివేత

లక్నో, మార్చి 22

యు.పి. విధాన సభలో తీవ్రమైన గందరగోళస్థితి ఏర్పడి కౌన్సిల్ గార్డులుమరియు పోలీసుల సహాయంతో మంది సోషలిస్టు సభ్యులు నేడు మార్షలుచే బయటికి గెంటివేయబడినారు. వీరిని స్పీకర్ సస్పెండ్ చేయగా వెళ్ళిపోక గోలచేయ ప్రారంభించడంతో ఇట్టిచర్య అవసరమైంది. స్పీకర్ సభను అరగంట వరకు వాయిదా వేసినా పరిస్థితిలో మార్పు లేకపోయింది. సభ వాయిదా చేయబడిన కాలంలో సోషలిస్టు సభ్యుడు మిశ్రా స్పీకర్ స్థానంలో వెళ్ళికూర్చొని సభ కార్యక్రమాన్ని కొనసాగించమన్నాడు.

గోరఖ్‌పూర్ కళాశాల వ్యవహారము మరియు నిన్న యిద్దరు సోషలిస్టు సభ్యులు సస్పెండ్ చేయబడటంపై డిప్యూటి హోం మంత్రి చేసిన ప్రకటనమీద అనుబంధ ప్రశ్నలు చేయడానికి స్పీకర్ అనుమతించకపోవడంతో సభలో గందరగోళం బయలుదేరింది.

స్పీకర్ ఎం.ఎం. వర్మ విధానసభలోకివచ్చి తన స్థానంలో కూర్చోవడమేతడవుగా సోషలిస్టుసభ్యుడు జాతీవాధ్ మిశ్రా విన్న ఇద్దరు సోషలిస్టు సభ్యులు సస్పెండ్ చేయబడటాన్ని ప్రస్తావించి సభ జాతి గౌరవాన్ని కోల్పోయిందని స్పీకర్ సభ్యులప్రాథమిక హక్కులను వినియోగించుకోనివ్వలేదని శ్రీవర్మ స్పీకరుస్థానములో ఉండదగినవాడు కాదన్నాడు. స్పీకర్ వర్మ విన్న సస్పెండు చేయబడిన సభ్యుల గూర్చి ప్రొసీజర్ పారపాటు పద్ధతి నాతంటే హాయిండ్ ఆఫ్ ఆర్డరుకు లేవదీయవచ్చని సభ ఒక నిర్ణయాన్ని తీసుకున్న తర్వాత తిరిగి ఈ వ్యవహారాన్ని తిరగతోడటం కూడదన్నారు.

మరో సోషలిస్టు సభ్యుడు రామ్ సుందర్ సాండేలేచిస్పీకర్ తీరుపరిశీలించాలన్నారు. దీని పై సభలో రభస పెరిగింది. జాతీవాధ్ మిశ్రా ప్రొసీజర్ నిబంధనల ప్రతిని సభలో చింపివేశాడు.

వాగార్జున సాగర్ వద్ద బహిరంగ వైలుకు ఏప్రిల్ 2 వ తేదీన ముఖ్య

ఉపాధ్యాయుల సమస్యలు

స్కూళ్లలో విద్యార్థుల రద్దీ

లోకసభలో విద్యా మంత్రిత్వశాఖ పద్దులపై చర్చలో సభ్యుల విమర్శ

న్యూఢిల్లీ, మార్చి 22

లోకసభ నేడు విద్యా మంత్రిత్వశాఖ బడ్జెటు పద్దులు చర్చించినప్పుడు ఉపాధ్యాయుల దుస్థితి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు అధిక సంఖ్యలో ఉంటుండటంవల్ల కలిగే సమస్యలు ప్రధానంగా ప్రస్తావనకు వచ్చినవి.

అధికార భాషగా హిందీని అవలంబించడానికి జరుగుతున్న ప్రయత్నం చాలా మందకొడిగా సాగుతుండటాన్ని కొందరు సభ్యులు విమర్శించారు. పి. ముత్తయ్య (మద్రాసు) కొన్ని రాష్ట్రాలలో మూడు భాషల బోధన పథకం అమలుజరుపబడనందుకు విచారాన్ని వ్యక్తం చేశారు. మద్రాస్ రాష్ట్రంలో పాఠశాలలో హిందీ పరీక్ష నిర్బంధం చేయబడలేదన్నారు. నిర్బంధ ఉచిత ప్రాథమిక విద్యా లక్ష్యం ఇంకా మనకు చాలా దూరంగానే ఉన్నదని కమ్యూనిస్టు సభ్యుడు ప్రొఫెసర్ హీరేన్ ముఖర్జీ విమర్శించారు. మురికికొండడు సభ్యులు ఈ కార్యక్రమం అమలులో ఉపాధ్యాయుల మరియు భవనాల కొరత లాంటి సమస్యల తక్షణమే పరిష్కరించాలని కోరారు. విద్యా రంగంలో కేంద్రానికి ఎక్కువ అధికారాలు ఇచ్చుటకు రాజ్యాంగాన్ని సవరించాలనే ప్రతిపాదనను శ్రీ ముఖర్జీ విమర్శించారు. ఈ విధంగా చేయడంవల్ల రాష్ట్రాల అధికారం కొంచెపరచబడుతుందన్నారు.

విద్యాశాఖ పద్దులపై రేపుగూడా లోకసభ చర్చిస్తుంది.

న్యూఢిల్లీలో ప్రాంతీయ కేంద్రం

ఆసియాలో విద్యాశాఖ సిబ్బంది శిక్షణనిమిత్తం

న్యూఢిల్లీ, మార్చి 22

1962 డిసెంబరు 22వ తేదీన ప్రారంభమైన విద్యా పర్యవేక్షకుల మొదట కోర్సు పూర్తి అయ్యింది. ఈ కోర్సులో శిక్షణపొందటానికి ఎనిమిది ఆసియా దేశాలనుంచి అభ్యర్థులు వచ్చారు. ఇందులో భారతదేశంతో అఫ్ఘనిస్తాన్, ఇండోనీషియా, కొరియా, మలయా, ఫిలిప్పీన్సు, థాయ్‌లాండ్, వియత్‌నామేలకు ప్రాతినిధ్యం కల్పించబడింది.

ఈ ప్రాంతంలో విద్యాప్రణాళికా రచయితలు, నిర్వాహకుల కొరకు మూడునెలలకోర్సును 1963 వేసంగిలో ప్రారంభించడానికి తలపెట్టింది. ఇది రెండవది. మొదటికోర్సులో ప్రతినిధులను పంపిన దేశాలన్నీ కూడా తమ ప్రతినిధులను పంపగలవని ఆశించబడుతోంది.

ఆసియాలో విద్యాప్రణాళికా రచయితలు, నిర్వాహకులు. పర్యవేక్షకుల శిక్షణ నిమిత్తం ఒక ప్రాంతీయ కేంద్రాన్ని భారత ప్రభుత్వం ఏర్పాటుచేసింది.

దీన్ని ఆసియాలో ప్రాథమిక విద్యాభివృద్ధి నిమిత్తం ప్రపంచవిద్యా వైజ్ఞానిక సాంస్కృతికసంస్థ కార్యక్రమంక్రింద ఏర్పాటుచేయడం జరిగింది.

ఈ ప్రాంతీయ కేంద్రం ప్రస్తుతానికి న్యూఢిల్లీలో ఇంద్రప్రస్థ ఇస్టేట్ లో భారతీయ పబ్లిక్ పరిపాలనాసంస్థ తాలూకు భవనంలో ఏర్పాటు చేయబడింది.

ప్రభుత్వం పరిశీలిస్తున్నటుల వెల్లడి

శాసన సభలో న్యాయ జైళ్ళ శాఖల పద్దుల ప్రతిపాదిస్తూ మంత్రి శ్రీ నరసింహారావు వివరణ

హైదరాబాద్, మార్చి 22

దేశరక్షణ అవసరాల తీర్పుటలో తోడ్పడేందుకై మన రాష్ట్రములోని జైలు పరిశ్రమల పునర్నిర్మాణానికి గల అవకాశాల రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వంతో సంప్రదిస్తున్నదని రాష్ట్ర న్యాయ సమాచార శాఖల మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు రు- 1.76 కోట్ల మేరకు తమ శాఖ పద్దుల నేడు శాసనసభలో ప్రతిపాదిస్తూ తెలిపారు.

హైదరాబాద్ లోని సెంట్రల్ జైలులో జవాన్‌లను అవసరమయిన మందుగుండు సామాగ్రి బాట్లుయూనిఫారములు తయారు చేయబడుతాయి. మిగతా జైళ్ళలో బెడ్ షీట్లు, బ్లాంకెట్లు, కారాదేశి మరియు గాజ్ వస్త్రం ఉత్పత్తిచేయబడుతున్నది.

ఈ వస్తువుల ధరల విషయమై ఇవి ఓపెన్ మార్కెట్ లో లభించే వస్తువుల ధరలతో పోటీకి నిలువలేవని జైలు కార్మికుల భృతిని పెంచడానికి ఇప్పటి ఉత్పత్తి స్థాయిని హెచ్చింపవలయడానికి తగు ప్రోత్సాహాన్ని ఇవ్వ రాష్ట్రప్రభుత్వం ఆలోచిస్తున్నదని శ్రీ పి. వి. నరసింహారావు సూచించారు.

జైళ్ళ సరిపాలనను మెరుగుపరచాలని ప్రభుత్వం కృషిచేస్తున్నది. ఖైదీలను సంస్కరించి బాగు చేయాలని ప్రభుత్వం సంకల్పం అని వీరు శాసన సభకు తెలిపారు.

మంత్రి ప్రసంగోత్సవం జరుపుకొనారని మంత్రి నరసింహారావుగారు చెప్పారు. హైదరాబాద్ నగరానికి సమీపములో గల మౌలాలీవద్ద ఏర్పరచబడిన వ్యవసాయ కాలనీ బహిరంగజైలుకు నమోదాగా ఉన్నది. ఈ కాలనీలో ఖైదీలకు వ్యవసాయం తోటల పెంపకం పండ్లుకూరగాయలపండించడంలో శిక్షణ ఇవ్వబడుతున్నది. ఆహారోత్పత్తిని పెంచవలసిన అవశ్యకత దృష్ట్యా ప్రభుత్వం ఈ కాలనీని ఇంకా విస్తరించడానికి కోళ్ళపెంపకం పాడి పరిశ్రమలాంటి ఇతర అంశాల ప్రవేశపెట్టడానికి ఆలోచిస్తున్నది.

ప్రభుత్వం ఇట్టి వ్యవసాయ కాలనీకి అవసరమువద్ద ఏర్పరచ దలుస్తున్నదని న్యాయ సమాచార శాఖల మంత్రి తెలిపారు. ఇట్టికాలనీలవల్ల జైలు భవనాల నిర్మాణానికి అయ్యే ఖర్చు తగ్గడమే కాక వీనివల్ల తగు ఆదాయం గూడా ప్రభుత్వానికి లభిస్తుంది. మన రాష్ట్రంలో 170 జైళ్ళు ఉన్నాయి. వీనిలో బాల్గుసెంట్రల్ జైళ్ళు ఆరు జిల్లాజైళ్ళు ఉన్నాయి. వీని అన్నింటిలో కలిపి 8240 ఖైదీలు ఉంచడానికి వసతి ఉన్నది. సెంట్రల్ మరియు జిల్లాజైళ్లలో ఖైదీల కొరకై ఎలిమెంటరీ స్కూలు యూనిట్లు ఉన్నాయి. తీరిక సమయాలలో ఖైదీలు పైత్రేటుగా తదువులోచదువు. సెంట్రల్ జైళ్ళలో లైబ్రరీలుగూడా కలవు. ఖైదీలకు వారి అభిరుచులను బట్టి వృత్తులు నేర్పబడుతవి. కొన్ని జైళ్ళలో రేడియోలు వినిపించడానికి సౌకర్యాలు ఉన్నాయి. ఆదివారాలు ఇతర పెలవు దినాలలో భజనలు సంగీత సాధనకు జైళ్ళలో సౌకర్యాలు కలవు. అన్ని జైళ్ళలో ఖైదీలకై వూర్తిగాలవు వైద్యసిబ్బంది ఉంచబడినది.

అలబాటు వద్ద నేరస్తులను సాధారణ ఖైదీలతో కలుపకుండా వేరే ఉంచడానికి యేర్పాటు చేయ ప్రభుత్వం ఆలోచిస్తున్నదని మంత్రి తెలిపారు.

రైల్వేలద్వారా సరుకుల రవాణా

కొత్త రికార్డు స్థాపన

న్యూఢిల్లీ, మార్చి 22

ఈ సంవత్సరం మొదటి 10 నెలల లోనూ రైలుద్వారా లోగ్గరవాణా టన్ను-లోమిటర్లరీత్యా 12.3 శాతం పెరిగినదని, మొత్తంసరుకుల రవాణా 10.7శాతం పెరిగినదని కేంద్రరైల్వే మంత్రి సర్దార్ స్వరణ్ సింగ్ నేడిక్కడ జరిగిన జాతీయ రైల్వే వాడకం దార్ల సలహాసంఘ సమావేశంలో వెల్లడించారు.

అత్యవసర పరిస్థితిదృష్ట్యా స్వల్ప వ్యవధిలో శీఘ్రగతిని సరుకులు చేరవేయవలసినదని రైల్వేలకు ఆదేశించడము జరిగినదని, ఈవాస్తవ పరిస్థితుల్లో రైల్వే ఒక్కటే చేరవేసినసరుకులు 65 శాతం పెరిగినదని రైల్వే మంత్రి చెప్పారు.

అస్సాం, ఉత్తరబెంగాలుల మధ్య రవాణా విషయంలో ఇండియా-పాకిస్తాన్ సరుల మార్గాలద్వారా సరుకుల సంయుక్త స్టీమర్ సర్వీసునిలిపివేయబడినందున బాధ్యత మరింత పెరిగినదని 1962 నవంబరు, డిసెంబరు నెలలలో రైల్వేలు 6,000 వేగనుల జనసమర్థ, 80 వేగనుల తేయాకు అదనముగా రవాణా చేశారని ఆయన చెప్పారు.

రైళ్ళలో రద్దీని గురించి ప్రస్తావిస్తూ ప్రయాణికులసంఖ్య ఆశించిన దానికంటె పెరిగినదని స్వయంతోడి తమైన అర్థికవ్యవస్థ ప్రయోజనాల దృష్ట్యా ప్రయాణికులకంటె సరుకుల రవాణాకు ప్రాధాన్యం యివ్వబడిందన్నారు.

స్వయంసమృద్ధి సాధనవిషయంలో రైల్వేలు విశేషమైన అభివృద్ధిని సాధించాయని 1961-62 లో రైల్వేల అవసరాలు దేశంలోనే మాటికి 92 వంతులవరకూ తీర్చబడిందని, రైల్వే రవాణాబాధ్యం తృతీయ ప్రణాళిక ద్వారా సాధించ తలపెట్టిన అభివృద్ధి దృష్ట్యా సవరి చారని ఆయనచెప్పారు.

బలిద్వీపంలో మరణాలు

జకార్తా, మార్చి 22

బలిద్వీపంలో అగ్నిపర్వతము ప్రేలుడువల్ల మరణించినవారి సంఖ్య 400 అని ఇప్పుడు తేలింది.

చనిపోయినవారిలో ఎక్కువమంది పిల్లలున్నారట-లావాపచ్చి పడుతుండగా తమఇండ్లను ఖాళీచేసి వెళ్ళగలుగనివారు అకస్మాత్తుగా మృత్యువుపాలయినారు.

'వెనుక బడిన తరగతుల వారి' సంక్షేమం

ప్రతి నెలా రు. ఒకటింబావు కోట్ల ఖర్చు

న్యూఢిల్లీ, మార్చి 22

తృతీయ పంచవర్ష ప్రణాళిక మొదటి సంవత్సరములో, అంటే 1961-62 లో వెనుకబడిన తరగతుల వారి సంక్షేమంకొరకు ప్రతినెలా రూ 1.25 కోట్లు ఖర్చు చేయబడింది. సామాన్య బడ్జెటులో ఈ సంక్షేమ కృషికి ప్రత్యేకించబడిన డబ్బుగాక అదనముగా యిది ఖర్చు చేయబడుతున్నది.

ఈ కృషికిగాను కేంద్ర ప్రభుత్వం తయారుచేసిన కార్యక్రమంలోవిప్రధానాంశాలలో ఒకటి అభివృద్ధి బ్లాకులను యేర్పాటుచేయటం, అట్టిబ్లాకులు 27 యేర్పాటు చేయబడినాయి. 48 యేర్పాటు చేయబడుతున్నాయి. ప్రణాళికా కాలంలో 881 అభివృద్ధి బ్లాకులను, ఒక్కొక్కబ్లాకులోమూడు 150-200 చదరపుమైళ్ళ ప్రాంతము, సుమారు 25000 మంది జనాభా వారిలో మూడింట రెండువంతులు కొండజాతివారు వుండేట్లు, ప్రారంభించాలని అంచనా.

మెట్రిక్యులేషన్ అనంతర స్కాలర్ షిప్

కేంద్ర విభాగం తాలూకు సమాజ ప్రధాన పథకమేమంటే మెట్రిక్యులేషన్ అనంతర విద్యా స్కాలర్ షిప్పులు మంజూరుచేయటం. క్రిందటి పది సంవత్సరాలలోను ఈ స్కాలర్ షిప్పులు. 6,440 నుంచి 72,485 కు అంటే 12 రెట్లు పెరిగాయి.

మల మూత్రాలను నెత్తిమీద పెట్టుకొని చేరవేసే పద్ధతిని పద్ధతిదేయాలని తలుస్తున్నారు. తోపుడు బండ్లను కొనటానికి స్థానిక సంస్థలు, పురపాలక సంఘాలకు సహాయపు గ్రాంటు యివ్వబడుతున్నది.

ఒక అక్షరం అంకకుమించి జనాభా ఉన్న తన సంఘాలకు పురపాలకు 50 శాతం, ఒక అక్షరం తక్కువగా జనాభావున్న వాటికి 75 శాతం సహాయపు గ్రాంట్లను కేంద్రం యిస్తుంది.

తాగుడుబండ్లు తోపుడు బండ్లను కొనటానికి వేర్వేరు రాష్ట్ర ప్రభుత్వాలకు ద్వితీయ ప్రణాళికా కాలంలో రూ. 55.83 కోట్లు మంజూరుచేశారు. దీని కొరకు తృతీయ పంచవర్ష ప్రణాళికలో రూ- 104.80 లక్షలు కేటాయించారు.

పెద్ద పెట్టున చమురును నిల్వ చేయటానికి సౌకర్యాలు

ఇండియన్ ఆయిల్ కంపెనీచే 230 పంపులు, 32 డిపోలు నిర్వహణ

న్యూఢిల్లీ, మార్చి 22

ప్రభుత్వ యాజమాన్యంక్రింద నిర్వహించబడుతున్న ఇండియన్ ఆయిల్ కంపెనీ 230 పెట్రోలు పంపులను, 32 డిపోలను దేశంలోని ముఖ్యమైన పట్టణాలలో నిర్వహిస్తున్నదని, 1962-63 సంవత్సరానికి గాను, ఇంధనాల మంత్రిత్వశాఖ వార్షిక నివేదికమట్టి తెలుస్తున్నది.

1959 జూన్‌లో ఈ కంపెనీ యేర్పాటు చేయబడింది. కొరతబడిన పెట్రోలియం వస్తువులను ఈ కంపెనీ దక్షిణాసియా దేశాలకు ఇచ్చిమోజాలుగా వాడుకోబడుతవి. మిగ్ విమానాల ఉత్పత్తి రెండుఫ్యాక్టరీలు ఏర్పరచబడుతవి.

మిగ్ విమానాల పరీక్ష

న్యూఢిల్లీ, మార్చి 22

సోవియట్ దేశం-నుండి దిగుమతి చేసుకున్న మిగ్ విమానాలలో ఒకటి లేక రెండు తిరిగి అమర్చబడి పరీక్షించి చూడబోతున్నవి.

భారతప్రభుత్వం తెప్పించుకుంటున్న స్కార్పిన్ (12) విమానాలలో వాల్గు వచ్చినవి- మనదేశంలో యీ రకము విమానాల తయారీకి ఇచ్చిమోజాలుగా వాడుకోబడుతవి. మిగ్ విమానాల ఉత్పత్తి రెండుఫ్యాక్టరీలు ఏర్పరచ బడుతవి.

జర్నలిస్టుల రిటైర్ మెంట్ వయస్సు

లోకసభలో ప్రయివేటు సభ్యుని బిల్లు

న్యూఢిల్లీ, మార్చి 22

వర్కింగ్ జర్నలిస్టులకు రిటైర్ మెంట్ వయస్సును నిర్ణయించాలన్న ఒక ప్రయివేటు సభ్యుని బిల్లుకు లోకసభలో నేడు చాదావుఅందరి ముద్దతు లభించిన కార్మికశాఖ ఉపమంత్రి సి. ఆర్. పట్టాభిరామన్ ఇట్టి ప్రతిపాదనను కైపాక్షిక సంఘంచర్చించి ఒక నిర్ణయాన్ని తీసుకొంది- ఈ బిల్లును ప్రభుత్వం ఆమోదింపజాలదని చెప్పడంతో ఈ బిల్లు ఉపసంహరింపబడింది.

ఈ బిల్లును ప్రతిపాదిస్తూ జర్నలిస్టు ఎం.పి.సి.కె. భట్టాచార్య వర్కింగ్ జర్నలిస్టులకు రిటైర్ మెంట్ వయస్సు నిర్ణయించబడనందున యజమానులు తమ జర్నలిస్టుం రిటైర్ కన్నుగిలోం కర్యాత్ కాంట్రాక్టుమీద పెట్టుకోవడం జరుగుతున్నదన్నారు. రిటైర్ మెంట్ వయస్సు 55సంవత్సరాలుండాలన్నారు.

శాస్త్రజ్ఞుల శాఖ

ఇతనరకు 1,400 మందికి పైగా ఎన్నిక

న్యూఢిల్లీ, మార్చి 22

1959మేలో శాస్త్రజ్ఞుల శాఖ యేర్పాటు చేయబడినప్పటి నుంచి ఈ శాఖపుగాను 1,400 మందికిపైగా శాస్త్రజ్ఞులనుయెన్నుకున్నారు.

విదేశాలనుంచి తిరిగి వచ్చే శాస్త్రజ్ఞులు, సాంకేతిక శాస్త్రజ్ఞులకు, ఉద్యోగాలను చూపించటానికే ఈ శాఖ ముఖ్యంగా ఉద్దేశించబడింది- యెన్నిక చేయబడిన వ్యక్తులు వారికి శాశ్వత కిఉద్యోగము ఏదైనా అభించేటంతవరకు, ప్రభుత్వ శాఖలకు అంటిపెట్టుకొనివని చేస్తుంటారు.

ఈ శాస్త్రజ్ఞులశాఖ మొదటవర్షపు నవుడు దీనిలో 100 మందిని చేర్చుకోవాలని నిశ్చయించారు. అయితే యిప్పుడు ఆ సంఖ్యను 500 దాకా పెంచారు. ఎన్నిక చేయబడిన వ్యక్తులకు నెలకురు.70 దాకాజీతము ఇవ్వవచ్చును.

1963 ఫిబ్రవరి 1 వరకు ఈశాఖలో 298 మంది శాస్త్రజ్ఞులు, సాంకేతిక శాస్త్రజ్ఞులు పనిచేస్తున్నారు.438 మంది విషయం విచారించబడుతున్నది. శాశ్వత ఉద్యోగాలు లభించటములో 193 మంది సాంకేతిక శాస్త్రజ్ఞులు వెళ్ళిపోయారు.

హైదరాబాద్, మార్చి 22

ఏప్రిల్ 21 న విజయవాడలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ వార్షిక సర్వసభ్య సమావేశం జరుగుతుంది. ఆ రోజు సాయంత్రము జరిగే యూనియన్ వార్షిక మహాసభకు రాష్ట్ర సమాచార మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ప్రారంభోత్సవం చేస్తారు. వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ మీనాక్షి సుందరం అధ్యక్షత వహిస్తారు.

రిటుహోటల్ హైదరాబాదు

రోటరీక్లబ్ సమావేశములో మార్చి 28వ తేదీ సాయంకాలము 7గంటలకు బిటిక్ హైకమిషనరు సర్ పాల్ గోర్-బూత్ ప్రసంగిస్తారు.

యు. పి. విధానసభలో ఇద్దరి సస్పెన్షను

లక్నో, మార్చి 22

యు-పి- విధానసభలో నిన్న గందరగోళ పరిస్థితుల మధ్య ఇద్దరు యునైటెడ్ సోషలిస్టు సభ్యులు శ్రీ నరసింగ్ జాదాయణ పాండే, శ్రీ మాస్టర్ సింగ్‌లను స్పీకర్ మార్షల్ ద్వారా బైటికి పంపించాల్సి వచ్చింది. వారి ప్రవర్తనకు నిరసనగా ముఖ్యమంత్రి ప్రతిపాదనపై వారిని నెల రోజులు స్పీకర్ సస్పెండు చేశారు.

విరామానంతరం యు- పి- విధాన సభ తిరిగి సమావేశము కాగానే యిద్దరి సస్పెన్షన్‌పట్ల నిరసనగా యునైటెడు సోషలిస్టుపార్టీ, జనసంఘ సభ్యులు, స్వతంత్రులు వాకౌటు జరిపారు.

మరో ఇద్దరు కేంద్ర మంత్రులకు ఖర్చుల అలవెన్సు

న్యూఢిల్లీ, మార్చి 23

కేంద్రప్రభుత్వ సామాజికాభివృద్ధి సహకారశాఖలమంత్రి, గృహనిర్మాణశాఖ మంత్రికూడా ఖర్చుల అలవెన్సు ఇవ్వడానికి నిర్ణయిస్తూ మంత్రులు (అలవెన్సులు వైద్య చికిత్స తదితర సౌకర్యాల) నిబంధనలకు సవరణ తేలిపింది.

దీనిప్రకారం శ్రీ ఎస్. కె. డే, శ్రీ మెహర్చంద్ ఖన్నాలకుకూడా నెలకు రూ.250 ఖర్చుల అలవెన్సుగా చెల్లించబడుతుంది. ఈ చెల్లింపు శ్రీ డే ఫిబ్రవరి 16 నుండి శ్రీ ఖన్నాకు 1962 నవంబరు 15 నుండి వర్తిస్తుంది.

ఇప్పటివరకూ యీఖర్చుల అలవెన్సు రూ. 500 చొప్పున కాబినెట్ మంత్రులకే ఉండేది. ప్రధానమంత్రి మాత్రము నెలకు రూ. 1000 తీసుకుంటారు.

శ్రీనగర్‌కు కన్నెక్షన్ రిటర్న్ టికెట్లు

న్యూఢిల్లీ, మార్చి 23

శ్రీనగర్ ప్రయాణానికిగాను మూడు మాసాల రైలు-రోడ్డు కన్నెక్షన్ రిటర్న్ టికెట్లు ఏప్రిల్ 1 నుండి ఇవ్వబడనున్నట్లు ఉత్తర రైల్వే ఒక ప్రకటన చేసింది.

ఢిల్లీ, అలహాబాద్, కాన్పూర్, లక్నో మున్నగు 17 స్టేషన్లనుండి ఈ శ్రీనగర్ రిటర్న్ టికెట్లు ఇస్తారు. ఈ కన్నెక్షన్ సౌకర్యము అక్టోబరు 31 వరకూ అమల్లో ఉంటుంది.

ఢిల్లీ, నైనిటాల్ నుండి తిరిగి రాక

హైదరాబాద్, 20-3-68

డాక్టర్ లుఖ్మాన్ కంటి పరీక్ష నిపుణులు ఢిల్లీ, నైనిటాల్ లో గత 8 వారములుగడిపి 16-3-1968 న తిరిగి హైదరాబాద్ వచ్చియున్నారు.

నేత్ర పరీక్షలు చేయించుకోదలచినవారు దిగువ సుదాహరించిన అడ్రసుకు వచ్చి డాక్టరు గారిని సంప్రదించవచ్చును.

"జనతా ఆప్టిషియన్స్" జవహర్ లాల్ నెహ్రూ రోడ్, పూర్వపు (నిజాంపాహిరోడ్) హైదరాబాద్ (ఆం. ప్ర.) డాక్టరుగారు పర్యటనలోవున్న సమయమున వారి అసిస్టెంట్లచే పరీక్ష చేయించుకొన్న వ్యక్తులు తిరిగి డాక్టరు గారిచే పరీక్ష చేయించుకోదలచిన యెడల వ్యయముగావచ్చి డాక్టరుగారిచే పరీక్ష చేయించుకోవచ్చును.

చార్జీలేదు.

ఇంతకు పూర్వము యిచ్చివున్న అద్దముల నెంబరులో ఏదయిన మార్పు వున్న యెడల అట్టివాటిని కూడా చార్జీలేకుండా మార్పు చేయించుకోవచ్చును.

మేనేజర్ బోరూమ్ ఇండ్ పర్చుపాప్

డాక్టర్ ఎస్. ఎమ్. లుఖ్మాన్

కంటిపరీక్ష నిపుణులు.

జనతా ఆప్టిషియన్స్ జవహర్ లాల్ నెహ్రూరోడ్ (పూర్వపు నిజాంపాహిరోడ్) హైదరాబాద్- (ఆం. ప్ర.) ఫోన్ నెం: 41141.

జ్ఞాపకముంచుకోండి.

వారికి డి.గోపాల్రావ్‌వారి

అరుణా

స్త్రీల ఆరోగ్యసౌభాగ్యాలకు

ఆయుర్వేదౌషధాలు

శుభకృత్ సం॥ ఫాల్గుణ బ॥ త్రయోదశి రా 12-27 ధనిష్ఠ ఉ 10-25 సా వ 5-9 మొ: 6-38 వరకు (శాలివాహన శకము: 2-1-1885) 23-3-1968 శనివారము

"విముఖు డగుటయుఁ గీకులు దమయంతన చెందు జనులఁ దా వారంకున్ సుముఖుం డగుటయు శుభములు సమకూరును శివుని యట్ల చరితములెల్లన్."

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

23 మార్చి 1968

శని వారము

వైద్య శాఖలో లంచగొండి తనము

—(o)—

రాష్ట్ర శాసనసభలో వైద్య శాఖ పద్దుమీద జరిగిన చర్చ యందు పాల్గొనిన సభ్యులు చాలమంది పార్టీ విభేదాలు లేకుండా వైద్యశాఖలో మితిమీరిపోతున్న లంచగొండితనాన్ని తీవ్రముగ విమర్శించినారు. ప్రజలకు నిత్యజీవితములో అత్యవసరమైనటువంటి, ప్రత్యక్ష సంబంధాలున్నటువంటి ప్రభుత్వశాఖ వైద్యశాఖ. మనదేశములో ప్రత్యేకించి మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో ఆకలి సమస్య తరువాత తిరిగి అంతటి తీవ్రమైన, క్లిష్టమైన సమస్య అనారోగ్యము. తినుటకు సరియైన ఆహార పదార్థాలు లేకపోవుట వలన, నివసించడానికి ఆరోగ్యకరమైన వసతి, పరిసరాలు లేనందువలన తదితరమైన ఆర్థిక కారణాలవలన వివిధ రకాల వ్యాధులు, రోగాలు వెలకబడిన ప్రాంతాలలో ప్రబలముగా ప్రచలితమగుచున్నవి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆరోగ్యశాఖల వారుమలేరియా, ఫైలేరియా, మశూచి, క్షయ వంటి వ్యాధుల నివారణకు సకల ప్రయత్నాలు జరుపుచున్నప్పటికిని వ్యాధులు తీవ్రత తగ్గుటలేదు. తగిన వైద్య సదుపాయాలు, సమయానికి అవసరమైన చికిత్స లేనందువలన ప్రాణాపాయము తప్పుటలేదు.

మన రాష్ట్రములో, విశేషించి పల్లె ప్రాంతాలయందు, వైద్య సదుపాయాలు చాల తక్కువ. వైద్యశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలసంఖ్య మనరాష్ట్రములోని జనసంఖ్యకు గాని, వ్యాధుల తీవ్రతకుగాని తగిన నిష్పత్తిలోలేవు. ఉన్న కొద్ది వైద్యశాలలుగూడ ప్రజల అవసరాలకు తగినట్టుగా లేవని చెప్పవచ్చును; ప్రతివొక వైద్యశాలలోను యేదోవొక కొరత కనుపించుచున్నది. జిల్లా కేంద్రములోని వైద్యశాలలో రోగులకు తగినంత వసతి లభించదు; పడకలసంఖ్య తక్కువ. ఇందువలన జిల్లా కేంద్రములోని వైద్యశాలలో ప్రవేశాన్ని సంపాదించుటకొరకు ప్రజలు రకరకాల యిబ్బందులను యెదుర్కొనవలసి వచ్చుచున్నది. వైద్యశాలలయెడుట రోగులు పడిగాపులు పడినప్పటికిని అధికారులకు కనికరము కలుగదు; డాక్టర్ల చేతులలో డబ్బులుపడనంతవరకు ప్రవేశములభించదు. తాలూకా కేంద్రాలలోని వైద్యశాలలలో పరిస్థితి మరింత ధారుణముగానున్నది; యిక్కడ వసతి, మందులు, పరికరాలు అన్నీ ఉన్నప్పటికిని డాక్టరుగారు రోగిని వైద్యశాలలో చేర్చుకొనరు; చికిత్సచేయరు; డాక్టరు యింటికివెళ్ళి డబ్బువెదజల్లి చికిత్స చేయించుకొనుటయే రోగికి శరణ్యము. రాష్ట్రశాసనసభలో పలువురు సభ్యులు వెల్లడించినట్లు ప్రభుత్వ వైద్యశాలలనుండి మందులు దొడ్డిదారిన మార్కెట్‌లో ప్రత్యక్షమగుచున్నవి; లేకున్నచో డాక్టరు స్వంత వైద్యముకొరకువినియోగింపబడుచున్నవి. ఇంతకంటెను ఘోరమైనది వైద్యశాలలో డాక్టర్ల, అధికారుల ప్రవర్తన. మానవుడన్నవానికి కనీసముగ అవసరమైన నీతి నియమాలు గూడ లేనందువలన అమాయకులైన వారెందరో ప్రాణాలను కోల్పోవుచున్నారు. ఇందుకు యెన్నో నిదర్శనాలు ప్రతికాముఖమున ప్రకటించబడినవి.

ఇంత దారుణమైన లంచగొండితనము, విధుల నిర్వహణలో వైఫల్యము ప్రజాపతి నిధులు, ప్రతికలద్వారా వెల్లడియైన తరువాతగూడ తగిన చర్యలు తీసుకొనకపోవుట మరింత విడ్డూరముగా మన్నది. ఎప్పుడు సమీక్షజరిగినా మన వైద్యశాఖలలోని దుస్థితి ఉన్నది ఉన్నట్లుగానె, యెక్కడ వేసిన గొంగలి అక్కడేఉన్నట్లు కనబడుచున్నది. పరిస్థితి యింత అసంతృప్తికరముగ, నిరాశామయముగా ఉన్నప్పుడు ప్రభుత్వము గట్టి చర్యలను తీసుకొనగలదని ప్రజలు భావించుట సహజము. వైద్యశాఖలోని లంచగొండితనాన్ని, దుమ్మెత్తు జాఢనము చేయడానికి ప్రభుత్వము తగిన కట్టుదిట్టాలు చేయగలదని విశ్వసించుచున్నాము.

శాస్త్రజ్ఞులు, విజ్ఞ మహిళల ఆవశ్యకత

బొంబాయిలో పలుసంస్థల సమావేశాలలో ప్రధాని శ్రీ నెహ్రూ ఉద్ఘాటన

బొంబాయి, మార్చి 22

"ఇండియా పారిశ్రామిక అభివృద్ధికి అన్నిటికంటె ముఖ్యమయినది సుశిక్షితులయిన సాంకేతికులు, పనివారు. అందువలన అనేక రంగాలలో ఉపాధ్యాయులు, పనివాళ్ళకు శిక్షణ గరపే వసతులు అవసరం" అని ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ నిన్న ఇక్కడ సెంట్రల్ ట్రయినింగు ఇన్‌స్టిట్యూటుకు పారితోషికోత్సవంచేస్తూఅన్నారు భారతీయ సంప్రదాయక పనితనాన్ని గురించి చెబుతూ శ్రీ నెహ్రూ నేటి యంత్రయుగానికి అనుగుణముగా ఈ ఇన్‌స్టిట్యూట్‌తో లభించే సాంకేతిక శిక్షణ అవసరాలను సద్వినియోగపరచుకోవాలిసిందిగామా, తద్వారా నవభారత నిర్మాణానికి తోడ్పడవలసిందిగామా యువకులను ఉద్బోధించారు.

కేంద్రప్లానింగు, లేబరు, ఎంప్లాయిమెంటుశాఖమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా స్వాగతంచెబుతూ ఈ బొంబాయి సంస్థకు సాధనసామగ్రి రూపములోనూ, అమెరికా సాంకేతికనిపుణుల సలహాల రూపరేఖలోను అమెరికా అంతర్జాతీయ అభివృద్ధిసంస్థ (యు-ఎస్-ఏ-ఐ.డి-) నుంచి "ఉదార సహాయం" లభించిందన్నారు. గత ఐదు సంవత్సరాలలో ఇట్టి శిక్షణసంస్థలు వాటుగు రెట్లు విస్తరించబడినా పనివారికొరత ఇంకా తీరలేదు అన్నారు.

రక్షణమంత్రి శ్రీ వై. బి. చ్యవన్ మాట్లాడుతూ ఈ ఇన్‌స్టిట్యూట్‌కు ముఖ్యంగా లఘుపరిశ్రమలకు నిపుణులయిన పనివారిని అందివ్వగలదనీ, నిరుద్యోగ సమస్య పరిష్కారానికి తోడ్పడగలదనీచెప్పారు. మహారాష్ట్ర గవర్నరు శ్రీమతి విజయలక్ష్మీపండిట్ ప్రసంగిస్తూ ఈసంస్థకు అమెరికాసహాయము లభించినందుకు హర్షం వెల్లడించింది.

భారత ప్రభుత్వ కార్మిక శాఖ డిప్యూటీ మంత్రి డా॥ ఎస్. పట్టాభిరామన్ అభినందనలతో సభ సమాప్తమయింది.

నిపా పరిశోధనా సంస్థకు ప్రారంభోత్సవం

భారత ప్రధాని శ్రీ నెహ్రూ నిన్న నేగుర్గాంలోని నిపా పరిశోధనా సంస్థకు కూడా ప్రారంభోత్సవము జరిపి పరిశ్రమ అవరణలో ఒక మొక్కను నాటారు. 25 మిలియన్ రూపాయల ఖర్చుతో నిర్మించబడిన యీ నిపా పరిశోధనాసంస్థ ప్రయివేటు రంగములో ఏర్పాటైన తొలిప్రాథమిక రాసాయనిక బయోలాజికల్ పరిశోధనా సంస్థ.

దేశములో నేషనల్ లేబరేటరీలు, పరిశోధనాసంస్థలు అధికంగాఏర్పాటు చేసుకొని శాస్త్రజ్ఞులను ఎక్కువ తయారు చేసుకోవలసిన అవశ్యకతను శ్రీ నెహ్రూ నిన్న యీ సమావేశములో పేర్కొన్నారు. కానే యువకుడుగా ఉన్నట్లయితే పరిశోధనారంగములో ప్రవేశించే వాడినన్నారు. ప్రజలు ప్రతిదానికీ మాత్రలు వాడే తత్వములోకి వచ్చినందుకాయన విమర్శించారు.

నిపా అధ్యక్షుడు డా॥ రాజర్షిశాపే స్వాగతము చెప్పారు- నిపా పరిశోధనాసంస్థ డైరెక్టరు డా॥ టి- ఆర్- గోవింజాచారికూడా ప్రసంగించారు- అతుల్ ప్రాడక్ట్స్ (o) అధ్యక్షుడు శ్రీ కస్తూర్భాయి లాల్ భాయి వందన సమర్పణ చేశారు.

ఎస్.ఎస్.డి.టి మహిళా విశ్వవిద్యాలయం

నిన్న శ్రీ నెహ్రూ ఎస్.ఎస్.డి.టి. మహిళావిశ్వవిద్యాలయానికి 80లక్షల ఖర్చుతో నిర్మించిన నూతన భవనానికి కూడా ప్రారంభోత్సవము జరుపుతూ మహిళల స్థాయిపైనే జాతి ప్రగతి ఆధారపడి నిర్మితమవుతుందన్నారు- మహిళల్లో విజ్ఞానము, చైతన్యం అందేలా ప్రపంచములో అన్నిరంగాలలో సేవచేయగలవారుగా తయారుచేయగల సంస్థల అవసరాన్ని ఆయన ప్రస్తావించారు-

సమావేశానికి అధ్యక్షత వహించిన మహారాష్ట్రగవర్నర్ శ్రీమతి విజయలక్ష్మీపండిట్ మహిళా విద్యా ఉన్నమనితమహర్షి కార్వేకు శ్రద్ధాంజలి సమర్పించారు- వైస్ ఛాన్సలరీ డా॥ ప్రమీలా వి. ఛాత్రే శ్రీ నెహ్రూకు పుష్పమాల వేశారు- డిప్ ఆఫ్ అర్ట్సు శ్రీమతి కారదాదిజావ్ నివేదిక సమర్పించారు-

కాంగ్రెసు వాదుల సమావేశం

ప్రధాని శ్రీ నెహ్రూ నిన్న నే వి-పి-ని-సి- అధ్యక్షాన ఏర్పాటయిన కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో కూడా ప్రసంగిస్తూ దేశములో సాంఘిక ఆర్థిక విప్లవాన్ని సాధించగల కాంగ్రెసు సంస్థను బలపరచాల్సిందిగా కోరారు- కాంగ్రెసు సంస్థ కేవలము ఎన్నికలలో పాల్గొనానికే అవసరమనుకుంటే సంస్థను రద్దు పరచడము మంచిదని అయన ముందలంచారు-

నిన్న రాజభవన్‌లో జరచేసిన ప్రధాని శ్రీ నెహ్రూను కలిసి అఖిల గోవాఫ్రంట్ వారు గోవాకు స్వతంత్ర ప్రతిపత్తినివ్వాలని కొంతకాలం క్రితం కోరగా గుర్తించానని మెమోరాండము అందజేశారు-

ప్రధాని శ్రీ నెహ్రూ నేటి ఉదయము విమానములో బైలుదేరి ఢిల్లీ చేరారు.

ఫలక్నుమా భవనం నిజాం సొంత ఆస్తి

కేంద్రం మునుపే నిర్ణయించినట్లు అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాదు, మార్చి 22

హైదరాబాదు శివార్లలో ఉన్న ఫలక్‌నుమా భవనము నిజాం నవాబు వ్యక్తిగతఆస్తి అని నేటిఉదయం శాసనసభ ప్రశ్నోత్తరాల సమయములో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి తెలిపారు-

ప్రభుత్వభవనముగా పరిగణింపబడుతున్న ఫలక్‌నుమాభవనాన్ని నిజాంకు అప్పగించారా అన్న ప్రశ్నకాయన పై జవాబిచ్చారు-

అనుబంధప్రశ్నలకుజవాబిస్తూ శ్రీ సంజీవరెడ్డి హైదరాబాదు రాష్ట్రము భారత భూభాగంలో లీనీకరింపబడిన సందర్భముగా నిజాం నవాబుకూ భారతప్రభుత్వానికిమధ్యజరిగిన ఒప్పందముప్రకారం ఫలక్‌నుమా భవనము నిజాం సొంతఆస్తిగా నిర్ణయింపబడిందన్నారు- తర్వాత ఆభవనం పరిసరాల్లో ఉన్న కొన్నిభవనాలగురించి సందేహము వచ్చింది- రాష్ట్ర ప్రభుత్వము కేంద్రానికివ్రాయగా ఫలక్‌నుమా భవనము పరిసరాల్లోని భవనాలుగూడా నిజాంవేనని కేంద్రం స్పష్టం చేసినట్లు ముఖ్యమంత్రి చెప్పారు-

హైదరాబాదు రాష్ట్రము భారత భూభాగములో లీనంకాకమునుపు ఫలక్‌నుమా భవనము ప్రభుత్వ భవనముగా పరిగణింపబడేదని ఒకసభ్యుడు అన్నారు-కాబట్టి ఇప్పుడా సమస్యను హైకోర్టులో, సుప్రీంకోర్టులో ఎందుకు నివేదించరాదని ఆయన ప్రశ్నించారు-

ఫలక్‌నుమాభవనయాజమాన్యం కేంద్రము చేయువరకే నిర్ణయమైపోగా ఇప్పుడాసమస్య తిరుగదోడవలసిన పనిలేదని ముఖ్యమంత్రి జవాబిచ్చారు-

హైదరాబాదుశివార్లలో ఒక చిన్న గుట్టమీద ఉన్న ఫలక్‌నుమాభవనాన్ని 1897లో ప్రస్తుత నిజాంనవాబు పూర్వీకులు 8లక్షల రూపాయలకు కొన్నారు-అందులో యిప్పుడు వజ్రవైడూర్యరత్నగోమేధికవుష్యరాగాది విలువయిన రాళ్ళూ, వర్ణచిత్రాలూ, ఫర్నిచరూ మున్నగునవి ఉన్నాయి.

మద్రాసుకు కృష్ణ నీరు

మద్రాసు అసెంబ్లీలో సబ్లిక్ వర్క్సు మంత్రి ప్రస్తావన

మద్రాసు, మార్చి 22

మద్రాసు ప్రయోజనాలకు గాను తమ రాష్ట్రాలలో పారుతున్న నదుల నుండి నీటిని మళ్ళించే విషయములో పొరుగు రాష్ట్రాలతో మద్రాసు ప్రభుత్వము ఒక అంగీకారానికి రావడానికి ప్రయత్నిస్తుందని ఇటువంటి విషయాలలో చాలా జాగ్రత్తగా వ్యవహరించడము అవసరమని మద్రాసు పి-డబ్ల్యు-డి- మంత్రి శ్రీ వి. రామయ్య నేడు అసెంబ్లీలో తనశాఖదిమాండ్లను ప్రవేశపెడుతూ అన్నారు-

ఈనదీజలాల మళ్ళింపు పథకాలకై రాష్ట్ర బడ్జెటులో యీసారి కోటి రూపాయలు కేటాయించినట్లాయన వెల్లడించారు.

మద్రాసునుండి ఆంధ్ర ప్రాంతము విడిపోవడముతో మద్రాసు రాష్ట్రపు నీటివనరులు చాలాపరిమితమైపోయాయనీ కృష్ణా గోదావరి నదీజలాల సంపత్తిని పరిశీలించడానికి కేంద్రము ఒక సంఘాన్ని వేసింది- నదీజలాలు కొంత భాగము మద్రాసుకు తరలించాలని మద్రాసు ప్రభుత్వముకోరింది కమీషన్ నివేదిక కేంద్రానికి సమర్పించబడింది- ఇది సున్నితమైన విషయమే- మద్రాసుకు ఎంతకావాలి తే అంత నీరు సంపాదించడానికి ప్రయత్నించాల్సి ఉంటుందని శ్రీరామయ్య అన్నాడు-

రాజమండ్రి స్టేట్ బ్యాంకులో 3 వేలు చోరి

మిర్తిపాడు అసిస్టెంటు మున్సిఫ్ నుండి

రాజమండ్రి, మార్చి 22

స్థానిక స్టేట్ బ్యాంకాఫ్ ఇండియాలో ఒక గుడ్డసంచిలో ఉంచబడిన రు 3158లను నిన్న ఎవరో మిర్తిపాడు అసిసెంటు విలేజిమున్సిఫు శ్రీ వెంకటరాజు నుండి దొంగిలించారు- భూమి శిస్తుగా శానవసూలుచేసిన ఆ మొత్తాన్ని బ్యాంకులో చెల్లించడానికి ఆయన బ్యాంకుకు వచ్చారు-

నేలమీద ఎవరో కొన్ని బాణాలు పడవేసి శ్రీ వెంకటరాజు దృష్టిని మళ్ళించారు- వెంటనే డిపాజిటర్ కౌంటర్ వద్ద ఉంచబడిన అడబ్బు సంచిని చేజిక్కించుకొని పారిపోయారు.

బద్వేలు ఉపఎన్నిక

స్వతంత్రపార్టీ అభ్యర్థిగా శ్రీ వి- వెంకటరమణరావు

హైదరాబాద్, మార్చి 22

బద్వేలు నియోజకవర్గంలో జరుగనున్న ఉప ఎన్నికకు స్వతంత్ర పార్టీ అభ్యర్థిగా శ్రీ వి- వెంకటరమణరావును నిలుపడానికి రాష్ట్ర స్వతంత్ర పార్టీ ఎన్నికల సంఘము నిర్ణయించింది- శ్రీ వెంకటరమణరావు అదే నియోజకవర్గమునుండి ఎన్నికైమృతి చెందిన శ్రీ వి- చిదానందం కుమారుడు- శ్రీ ఎన్-బలరామకృష్ణారెడ్డి అభ్యర్థిగా నెలెక్టు అయ్యారు-

కేరళలో రాకెట్ ప్రయోగ స్థావరం ఏర్పాటు

మొత్తం మూడు అణువిద్యుత్కేంద్రాల స్థాపన

న్యూఢిల్లీ మార్చి 22

కేరళలో రాకెట్ ప్రయోగ స్థావరం నెలకొల్పడం అంతరిక్ష పరిశోధన రంగంలో ఇండియా కృషి ప్రారంభమైంది. ఈ ప్రాజెక్టులో సహాయ సహకారాల నిమిత్తము అమెరికాతో చేసుకొన్న ఒక ఒప్పందంపై సంతకాలు జరిగాయి. ఈ వివరాలు అణుశక్తి శాఖ తాలూకు 1968-69 వ సంవత్సరపు వార్షికనివేదికలో వెల్లడి చేయబడినాయి. ఈ నివేదికలో ఇంకా కొంత విషయాలుకూడా తెలియచేయబడినాయి. భారతీయ అణుశాస్త్రజ్ఞులు, ఇంజనీర్లు రాజస్థాన్‌లోనిరావతాపూర్ కు సమీపములో రాణాప్రతాప్ సాగర్‌వద్ద అణువిద్యుత్కేంద్రం నిర్మిస్తారు- ఇది ఇక్కడ నిర్మింపబడుతున్న రెండవ కేంద్రం. ఈ కేంద్రము తాలూకు సమూనాలుమాత్రమే కెనడానుంచి తెప్పిస్తారు.

తారాపూర్‌లో మొట్టమొదట అణువిద్యుత్కేంద్రం ఏర్పాటుకు సంబంధించిన ప్రారంభకృషి పూర్తి అయ్యింది. ఈ కేంద్రం నెలకొల్పడానికిగాను అమెరికాకుచెందినజనరల్ ఎలక్ట్రికల్ కంపెనీలో కుదిరిన ఒకఒప్పందంపై సంతకాలుజరిగాయి. ఈ కేంద్రము ఏర్పాటుకు సొమ్ము సమకూర్చడము, ఇంధనము సరఫరా, దీనికి సంబంధించిన ఇతర అంశాల విషయములో ఏర్పాట్లు వివరాలకు అమెరికా ప్రభుత్వంతో సంప్రదించి తుదిరూపంఇవ్వడం జరుగుతోంది

అణు విద్యుత్కేంద్రాలు

880 మెగావాట్ల సకరవు విద్యుదుత్పాదకశక్తితో తారాపూర్‌లో నెలకొల్పబడే ప్రప్రథమ అణువిద్యుత్కేంద్రానికి రూ 43.85 కోట్లు ఖర్చుఅవుతుంది. 8.00 మెగావాట్ల విద్యుచ్ఛక్తి మాత్రమే ఉత్పత్తిచేయగల కేంద్రాల నిమిత్తం తృతీయ ప్రణాళికలో రూ 61 కోట్లు కేటాయించడం జరిగింది.

ఈ కేంద్రంనుంచి పరఫరాఅయ్యే విద్యుచ్ఛక్తిధర కిలోవాటుకు సుమారు రూ 8-25 న-పై-లు ఉంటుంది- ఈ కేంద్రంనుంచి మహారాష్ట్ర-గుజరాత్ ప్రాంతంలోని పారిశ్రామిక కేంద్రానికి విద్యుచ్ఛక్తి సరఫరా అవుతుంది-

తారాపూర్ లో సివిల్ ఇంజనీరింగ్ నిర్మాణాల విషయములో జెస్సోప్ కంపెనీ ఒక యురేనియమ్ ఖనిజము నుంచి యురేనియమ్ వేరుచేయడానికి ఇండియన్ రేర్ ఎర్త్స్ లిమిటెడ్ కంపెనీ ఒక యురేనియమ్‌మిల్లు నెలకొల్పుతోంది-

గాల్‌బ్రెత్‌చే నాధులా కనుమ సందర్శన

గాంగ్‌టక్, మార్చి 22

అమెరికా రాయబారి ప్రొ॥ జాన్ కెనెత్ గాల్‌బ్రెత్ నిన్న ఉదయము నాధులా కనుమను సందర్శించారు. అయనవెంట అయన సైనిక కార్యదర్శి, భారత సైనిక శాఖకు చెందిన లెఫ్టినెంట్ జనరల్ హార్వర్స్‌సింగ్ కూడా ఉన్నారు.

కేటిఉదయం గాల్‌బ్రెత్ విమానములో నాధులా కనుమనుండి ఢిల్లీకి తిరిగివచ్చారు.

సంతానాన్ని అమ్ముకోదలిచిన తండ్రి

భువనేశ్వర్, మార్చి 22

ఒంస్పాలోని బాలాసోర్ జిల్లాలో వర్షాభావంవల్ల కాటకానికి గురయిన ప్రాంతంలోని ఒక గ్రామానికిచెందిన ఒక వ్యక్తి తన శక్తికి లోబడి తన సంతానములో ఒకరినిఅమ్మడం, మరో పల్లెలోని అమ్మనంపిధ్దుకూడావడం నిన్న ఒరిస్సా అసెంబ్లీలో వాయిదా తీర్మానానికి ఆధారమైంది- పి.ఎస్-సి. నాయకుడు శ్రీ పి-కె-దాస్ యీవాయిదా తీర్మానము ప్రతిపాదించారు- హోం మంత్రి శ్రీ నీలమణి రౌతాయి జవాబిస్తూ జిల్లా అధికారులనుకమగొనగా అటువంటి సంఘటనజరుగలేదని తెలిసిందనీ అయినా పూర్తివివరాలను తోరానీ చెప్పారు- స్పీకర్ వాయిదా తీర్మానాన్ని విరాకరించారు.

సభాపతి ద్వారా శాసనసభ్యులకు సమన్లు జారీ

శాసనసభా ధిక్కారనేరమే అవుతుందని స్పీకర్ ప్రకటన

హైదరాబాద్, మార్చి 22

శాసనసభ సమావేశమవుతుండగా సమావేశ భవనావరణలోఉన్న శాసనసభ్యులపై సమన్లు జారీచేయకపోవడం సభాపతినిగాని లేదా శాసనసభకు చెందిన మరే అధికారిని గాని కోరడము శాసనసభ హక్కులకు ధిక్కారనేరానికి పాల్పడడమే అవుతుందని నేడు శాసనసభలో సభాపతి శ్రీ బి.వి. సుబ్బారెడ్డి ప్రకటించారు.

ఇటీవలగా ఒక జుడీషియల్ సెకండు క్లాస్ మేజిస్ట్రేట్, ఒక మునిసిఫ్ మెజిస్ట్రేట్ తనకు సమన్లు పంపుతూ ఆ సమన్లను యిద్దరు శాసనసభ్యులకు జారీ చేయించాల్సిందిగా కోరిన విషయాన్ని సభాపతి ప్రస్తావించి పై నిర్ణయాన్ని ప్రకటించారు- ఇంతలో మరో అంశముకూడా ఉన్నదటూ ఆయన శాసనసభ సమావేశమవుతుండగా సభ్యులను కోర్టుకు హాజరుకావాల్సిందిగా ఒత్తిడి తేవడము తగుబాటన్న సమస్యకూడా ఇమిడి ఉందన్నారు- సాక్ష్యులుగా కోర్టుల హాజరు కావాల్సిందని సభ్యులను కోరినా హాజరు కావాలన్న నిబంధన శాసనసభ్యులకు వర్తించదనీ శాసనసభా కార్యక్రమాలలో పాల్గొంటున్న వ్యక్తిని మరే కార్యక్రమాలూ ఆటంకపరచరాదన్న సిద్ధాంతము ప్రచారము అస్వాతంత్ర్యము ఇవ్వబడిందనీ శ్రీ సుబ్బారెడ్డి ప్రస్తావించారు-

అసలీ రెండు సమన్ల విషయమూ శాసనసభా హక్కులకమిటికి నివేదించదగినదే అయినా ఆ మెజిస్ట్రేట్లు తెలియక అలా సమన్లు స్పీకర్‌కు పంపి ఉంటారని భావించి తాను ప్రివిలేజెస్ కమిటికి వాటిని నివేదించడములేదని సభాపతి తెలిపారు-

ఇక ముందిలా జరుగకుండా జాగ్రత్తపడాల్సిందని ఆయన సభా వారికి సూచించారు.

పొట్టిపాలెం రైతులపై దాడి

మొత్తం వెళగురిపై కేసు: అసెంబ్లీలో ముఖ్యమంత్రి వెల్లడి

హైదరాబాదు, మార్చి 22

రావూర్ సమీపాన మార్చి 19న కోర్టుకు హాజరై బస్సులో తిరిగివస్తున్న పొట్టిపాలెం రైతులపైన తమకమ్యూనిస్టు నాయకుని నాయకత్వాన వ్యవసాయ కార్మికులు దాడిచేశారని ఈ దాడిలో రసుంది గాయపడ్డారని తీవ్రముగా గాయాలు తగిలిన ముగ్గురు యింకా ఆసుపత్రిలో నే ఉన్నారని నేడు రాష్ట్ర శాసనసభలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి తెలియచేశారు.

శ్రీ జి. సి- కొండయ్య (కాం) ప్రశ్నుత్వదృష్టి వాకర్షిస్తూ అడిగిన ప్రశ్నిపాదన పై సమాధానము అందజేస్తూ ముఖ్యమంత్రి రైతులూ, వ్యవసాయ కూలీలు అంతా పొట్టిపాలెం గ్రామస్తులేనని చెప్పారు.

శ్రీ సిద్దారెడ్డి అనుబాతనిలో నలుగురు 24నుండి అరెస్టుచేయబడ్డారు. వారిపై కేసులు పెట్టబడ్డాయి- పొట్టిపాలెములో పోలీసుగస్తీ ఉంచబడినదనీ ప్రస్తుతము పరిస్థితి ప్రశాంతముగా ఉందనీ శ్రీ సంజీవరెడ్డి చెప్పడం చారు- మిగతా కేసుఅంతా కోర్టు విచారణలో ఉన్నందున శాసనితకన్న ఏమి చెప్పజాలనని ఆయన పేర్కొన్నారు.

నదీజలాల సమస్యకు ఢిల్లీ రంగస్థలం

ప్రధాని శ్రీ నెహ్రూ జోక్యం తీసుకొనే సూచనలు

బెంగుళూరు, మార్చి 22

రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఢిల్లీలో ఉన్న అవకాశం వినియోగించుకొని కొద్దిరోజులో జరిగే ప్రధాని శ్రీ నెహ్రూ కృష్ణా గోదావరి నదీజలాల వివాదాన్ని పరిష్కరించేందుకు ప్రయత్నించవచ్చునని యిక్కడ అనుకుంటున్నారు.

ఈలోగా మైసూరు, మహారాష్ట్ర ఎం. పి. లు ఆంధ్ర ప్రదేశ్ ఎం. పి. లతో యీవారం ప్రథమ భాగములో చర్చలుజరిపి ఉన్నారు- ఈ చర్చల్లో పరస్పర నిర్ణయాలకు రాజానందుకయీ ఎం- పి-లు ప్రధానిని ఒకమెమొరాండము అందజేశారు- గత మంగళవారమునాడే యీ మెమోరాండము అందజేయబడింది.

మైసూర్, మహారాష్ట్ర, ఆంధ్ర ప్రదేశ్‌లకు చెందిన కేంద్ర మంత్రులలో యీనదీజలాల వివాదంపై ఇరిగేషన్ మంత్రి రఫీక్ అహ్మద్ ఇరాహింకూడా చర్చలు సాగిస్తున్నారని తెలుస్తున్నది.

ఈ నెలాఖరుకే నదీజలాల వివాదముపై కేంద్రనిర్ణయము ప్రకటించబడగలదనికూడా తెలుస్తున్నది.

జాతీయ అభివృద్ధిమండలి సమావేశాల సందర్భముగా ముఖ్యమంత్రులు ఢిల్లీలోనున్నారు.

భద్రాచలానికి ప్రత్యేక బస్సులు

హైదరాబాద్, మార్చి 22

భద్రాచలములో శ్రీరామనవమి ఉత్సవాలకు హాజరయ్యే యాత్రికుల సౌకర్యార్థము ఆర్. టి. సి. వారు హైదరాబాదు, విజయవాడ, ఏలూరు, గుంటూర్లనుండి చింతలపేటు వరకూ ప్రత్యేక బస్సులు నడుపనున్నారు. బస్సుటికెట్లు సింగిల్, రిటర్న్ ప్రయాణాలకయి యిలా ఉన్నాయి-

హైదరాబాదు గుంటూరు ఏలూర్ల నుండి రు- 10.50, రు-18; విజయవాడనుండి రూ- 9, రూ- 15.

హైదరాబాదు నుండి బస్సులు మార్చి 25, 26

టెండర్ నోటీసు నెం. 23

దిగువ నుదాహరించిన పనికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పి. డబ్ల్యు. డి. రైల్వేలు, ఎన్. ఇ. ఎస్. లలో రిజిస్టరయిన కంట్రాక్టర్లనుండి ప్రాజెక్టు ఇంజనీర్ సింథెటిక్ డ్రగ్స్ ప్రాజెక్టు హైద్రాబాద్ (అం. ప్ర) వారిచే సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

పని పేరు	కంట్రాక్టు అంచనా విలువ	నిర్మాణపనికి డిపాజిట్ మొత్తం	టెండరు ఫారం అమ్మే తేదీ మరియు టెండర్లు స్వీకరించే తేదీ	టెండరు ఫారం ఖరీదు	పనిని పూర్తి చేయవలసిన గడువు
హైద్రాబాద్ కూకట్‌పల్లి వద్ద సింథెటిక్ డ్రగ్స్ ప్రాజెక్టు టౌన్ షిప్ ప్రాంతంలో టైప్ IV క్వార్టర్ల నిర్మాణం.	రు. 88,000/-	రు. 2,075/-	రు. న. పై. 10 - 20	8 నెలలు

(1) టెండర్లు 9-4-1968 సా॥ 3-30 గం. వరకు తీసుకోబడును.

(2) టెండర్లు దిగువ పంతకం చేసిన వారిచే 9-4-68 సా॥ 4-0 గం॥ తెరువబడును.

(3) అంశముల షెడ్యూలుతో టెండర్ ఫారములు మరియు స్పెసిఫికేషనులు 3-8-1968 నుండి 30-8-1968 వరకు ఆఫీసు పని రోజులలో ఉ॥ 10-0 నుండి సా॥ 3-30 గం॥ వరకు అమ్మబడును. టెండర్ డాక్యుమెంట్ ఖరీదు వాపసు యివ్వబడదు.

(4) ఇన్‌కంటాక్స్ క్లియరన్స్ సర్టిఫికెట్లు పంపగలిగిన కంట్రాక్టర్లు మాత్రమే పనికి టెండరు చేయుటకు అర్హులు.

(5) ఎమ్. డి. ఎస్. ఎస్. ప్రకారం పని నిర్వహించవలెను.

(6) గెలుపొందిన కంట్రాక్టర్లు పని పొందిన 7 రోజులలోపు ప్రాజెక్టు అధికారులచే నిర్ణయించబడిన ప్రకారం అగ్రిమెంటు వ్రాసి యివ్వవలెను.

(7) కోరబడిన డిపాజిట్ పైకమును "ఇండియన్ డ్రగ్స్ అండ్ ఫార్మస్యూటికల్స్ లిమిటెడ్" పేర స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హైద్రాబాద్‌నందు చెల్లించవలెను. పై పారిపేర డ్రాఫ్టుల ద్వారా కూడా చెల్లించవచ్చును. అయితే చెక్కులు అంగీకరించబడవు.

(8) కోరెయెడల కంట్రాక్టర్లు తమ రిజిస్ట్రేషన్ కాపీని చూపించవలసి యుండును.

(9) బయట ప్రాంతములలోని కంట్రాక్టర్లు టెండర్ డాక్యుమెంట్లపొందడంచే యెడల పర్మిట్ సమయములోపు అందజేయవలెను. పోస్టల్ రవాణాలలో అయ్యే ఆలస్యములకు యీ సంస్థ యెట్టి బాధ్యత వహించదు.

ఇండియన్ డ్రగ్స్ అండ్ ఫార్మస్యూటికల్స్ లిమిటెడ్

తేది 4-8-1968
గాంధీభవన్
హైదరాబాద్-దక్కన్

(టి. వీర్‌వాఢ్‌రాయ్)
ప్రాజెక్టు ఇంజనీర్

ప్రకటన

మొత్తము వెపారస్తులకు తెలియచేయడం యేమనగా వ్యవసాయ వస్తులను అమ్మేవారు 1963 నుండి 1964 వరకు (ఏప్రిల్) 1-4-63 నుండి 30-4-63 ఒక నెల పద్దతులో మార్కెటు లైసెన్సు పొందగలరు. తీసుకోనియెడల చట్టం ప్రకారంగా, (మే) 1-5-63 నుండి లేటుఫీజుతో లైసెన్సు తీసుకొనబడును.

చైర్మన్, మార్కెటుకమిటి, హైద్రాబాద్

నేటి రాత్రి — నేటి రాత్రి

భక్తవిక్రమార్క

(తెలుగులో మూతన చింటు)

తా॥ ఎన్. టి. రామారావు, ఎస్. వి. రంగారావు, రేలంగి, కాంతారావు, అంజలి, గిరిజ.

మినర్వా - (సికింద్రాబాద్)

ఆటలు: 2-15, 6-15, 9-30

పి. వి. వి. ఎస్. ఎమ్. పిక్చర్స్ విడుదల.

8వ సంయుక్త వారం

నవీన చిత్రా వారి:

సవతి కొడుకు

(తెలుగు)

దర్శకత్వం: వై. రంగారావు. సంగీతం: టి. వి. రాజు & సి పెచ్. సత్యం.

తా॥ ఎన్. టి. రామారావు, గుమ్మడి, రేలంగి, వి. ఎస్. ఆర్. జానకి, గిరిజ, జానంతి, హేమలత, బేబి. బాలకృష్ణ, తంగర.

దిల్‌షాద్-హైద్రాబాద్ రాజేశ్వర్-సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 3-00, 6-15, 9-30, గం.

4 వ వారం: మార్కండేయ-పరంగల్.

—ఎస్. ఎస్. ఎ. వి. విడుదల.

పేనుకబడిన వర్గాల సంక్షేమానికి కృషి

సాంఘిక కార్యకర్తలకు శ్రీమతి రామచంద్రన్ ఉద్బోధ

న్యూఢిల్లీ, మార్చి 23

ఇటీవల యేర్పాటు చేయబడిన కేంద్ర సాంఘిక సంక్షేమ మండలితొలి సమావేశంలో మొన్న ఉపన్యసిస్తూ కేంద్ర విద్యాశాఖ ఉపమంత్రి శ్రీమతి సౌందరం రామచంద్రన్, సంఘంలోని బలహీన వర్గాలవారేగాకుండా పూర్తిగా వెనుకబడిన వర్గాలవారు గూడా తమంతటి కార్యకలాపాల వలన భాగము పొందునట్లు సభ్యులు ప్రయత్నించాలని చెప్పారు. "సాంఘిక సంక్షేమ కృషి జరగని ప్రాంతాలలో గ్రామీణ కార్యకలాపాలను సృష్టించడము చాలా కష్టమైన విషయము. అయితే యిదే నిజమైన సేవ" అనిజమె అన్నారు. క్రిందటి పది సంవత్సరాలలోను సాంఘిక సంక్షేమ రంగములో అద్భుతముగా కృషి చేసినందుకు ఉపమంత్రి ఈ మండలిని ప్రశంసించారు. దేశములోని అన్ని రాష్ట్రాల ప్రతినిధులు ఈ కొత్త మండలిలో సభ్యులుగా వుండటముతో, దేశములో సాంఘిక సంక్షేమాన్ని గూర్చిన సమన్వితకార్యక్రమాన్ని అమలు పరచటానికిగాను సహకార కృషిని జరపటములో ఈ మండలి ప్రముఖపాత్ర వహిస్తుంది అని గూడా శ్రీమతి రామచంద్రన్ చెప్పారు.

కేంద్ర సాంఘిక సంక్షేమ మండలి అధ్యక్షులు శ్రీమతి అచ్చమ్మజాన్ మత్తాయి, సభ్యులకు స్వాగతము చెప్పారు. ఈమండలి తొలి అధ్యక్షురాలు శ్రీమతిదుర్గాబాయిదేశ్‌ముఖ్ చేసిన సేవను ప్రశంసించారు. సరిహద్దు ప్రాంతాలలోను, జనాభా కుటుంబాలకొరకు తీవ్రతరగా కృషిచేయవలసి వున్నదనిగూడా ఆమె ఉద్ఘాటించారు. సరిహద్దుప్రాంతాలలో సంక్షేమకార్యకలాపాలను నిర్వహించేందుకు పద్ధతులను గూడా ఈ సమావేశము చర్చిస్తుంది.

ఈమండలి సభ్యులు రెండు నిమిషాల నిశ్శబ్దముగా నిలబడి కీ॥శే॥ రాజేంద్ర ప్రసాద్‌కు శ్రద్ధాంజలి ఘటించారు.

రష్యాలో కూడా అవినీతి

కజకస్థాన్‌లో దాదాపు 1 500 మంది బర్‌తరఫ్

మాస్కో, మార్చి 22

కజకస్థాన్ రిపబ్లిక్‌లో ఖరీదైన దొంగతనాలు ఇతర నేరాలూకాలించినందుకు వివిధ వాణిజ్య వ్యవస్థలనుండి క్రిందటేడు వేలాది ఉద్యోగులిని బర్తరఫ్ చేసినట్లు రష్యా వార్తాప్రతిక ద్వారా తెలుస్తున్నది.

కజకస్థాన్ ప్రావదా ప్రతికలో ఆల్మా ఆటాలో జరిగిన ఒక సమావేశమందు కజకస్థాను కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి ఇస్మాయిల్ యూసుపోవ్ తెలియజరచిన అంశాలు ప్రకటించబడ్డాయి.

వివిధ వేరాలక్రింద కజకస్థాను రిపబ్లిక్ వాణిజ్యశాఖలోని 2840 మందిని ఇతర వాణిజ్య వ్యవస్థల్లోని 16 వేల మందిని బర్తరఫ్ చేశారని ఆతడు తెలియజేశాడు.

బర్తరఫ్ అయిన ఉద్యోగులవల్ల కజకస్థాన్ రిపబ్లిక్ వాణిజ్యశాఖకు 10 లక్షల రూబుళ్ళు, రిపబ్లిక్ సహకార సంఘానికి 60 లక్షల రూబుళ్ళు, సహకార సంస్థ అసమర్థతవల్ల 1.0 లక్షల రూబుళ్లు నష్టమయ్యాయట.

శాంతిస్వరూప్‌భట్నాగర్ స్మారక బహుమతులు

న్యూఢిల్లీ మార్చి 22

వైజ్ఞానిక పరిశోధనలకుగాను ఇవ్వబడు శాంతిస్వరూపు భట్నాగర్ స్మారక బహుమతులను ప్రధాన మంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ, శాస్త్రప్రతిపదిక పరిశోధనాసంస్థకుచెందిన ప్రొఫెసర్ కె. చంద్రశేఖరన్‌కు, భారత గణాంక వ్యవహారాల పంథకుచెందిన శ్రీ వి. రాధాకృష్ణరావుకు రేపు జాతీయ భౌతికప్రయోగ కేంద్రము అడిటోరియములో జరిగే ప్రత్యేక వేడుకలో బహూకరిస్తారు.

ఈ బహుమతి విలువ రూ. 10000-ఇది 1957లో కీ॥ శే॥ డాక్టర్ శాంతిస్వరూపు భట్నాగర్ జ్ఞాపకార్థము వైజ్ఞానిక, పారిశ్రామిక పరిశోధనా మండలిచే యేర్పాటు చేయబడింది- జాతీయ భౌతిక ప్రయోగ కేంద్రము డైరెక్టరుగా పనిచేసిన కీ॥ శే॥ డాక్టర్ కె-ఎస్-కృష్ణన్‌కు మొదటి బహుమతి యివ్వబడింది.

లండన్‌నుండి భోపాల్ కర్మాగారానికి యంత్రాల సప్లయి

లండన్, మార్చి 22

భోపాల్‌లోని భారీ విద్యుత్పరికరాల కర్మాగారానికిగాను యంత్రాలు సప్లయి చేయడానికి 11 లక్షల పౌండ్ల విలువ మేరకు లండన్‌లోని ఆపోస్ యేలెడ్ ఎలక్ట్రికల్ కంపెనికి కంట్రాక్టు లభించింది.



హైద్రాబాద్-ఎ

ఆదివారము మార్చి 2

405.4 మి (740 కిలోసై)

ఉ॥6-30ప్రభాత్ 6-35కార్యక్రమ వివరణ, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని, 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7.15 ప్రస్తుతాంశం, 7-20 సంగీత కీర్తన, 7-30 అమరవాణి (విజయవాడనుండిరిలే), 7.45 సి.ఎస్. రామలింగంసిస్టర్, 8-00 అం-వా, 8-15 దేశభక్తి పాటలు, 9-30 మబద్ధ సంగీత, 8-45 పిల్లలకుపాటలు, 9-00 బి చ్చోం కేలి యే, 9-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 చిత్రగీతాలు, 1.00 రంగవల్లి- స్త్రీల కార్యక్రమం, మమకారం నాటిక రచన: యస్. వుత్తమ్ బాయి, మీరుకోరినపాటలు, వీరభారి విజయభేరి, ఇష్టాగోష్ఠి, మంగళము, 1-40 హిం-వా, 1.50 తె-వా 3.00 వాతావరణ సూచన, ప్రాదేశిక సుగమసంగీత, 3-10 ఉ-వా, 3-20 బాలవినోదం- పిల్లల కార్యక్రమము, పిలుపుపాట, ఈతగుంటలో పొట్టిజావలవాడి. ఉడతాభక్తి- యా పకము, పాట నేర్చుకో, జవీ-జవీ, 3-00 పంథవాడి యు గే యు గే నాటిక- రచన: వి. సహజానంద, 4.00ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6-20 నగర వాణి హైద్రాబాద్ డయిరీ, అరకులోయ రూపకము- రచన: వి.సహజానంద, శ్యామలాకి ఇదే తరుణం రచన: టి. కృష్ణ మోహన్ రావు, దేశభక్తి గీతాలు, 7-00 తె-వా, 7-15 మెహ్‌ఫిల్ షేర్: స్వీయ కవిత (ఉర్దూ), 7.30 హైద్రాబాద్ బి వలె, 8-00 చిత్రసీమ, 8-30 ఢిల్లీనుండిరిలే, 8-40 పి.ఎస్. రామలింగం: సితార్, 8-55 ప్రస్తుతాంశం, 9-00 అం-వా, 9-10 ఉ-వా, 9-30 ఢిల్లీ నుండి రిలే, 9-45 సుగమ సంగీత, 10-00 సి.ఎస్.రామలింగం: సితార్, 10-30 అం-వా, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైద్రాబాదు-బి

89.42 మి (3355 కిలోసై)

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

49.02 మి (6120 కిలో సై)

8-00 హైద్రాబాద్ ఎ వలె, 8-30 జయలక్ష్మీనవరాత్రి, వి. కువ్వస్వామి పయొలిన్, పుచ్చా సుబ్బారావు: మృదంగం, 9-30 ప్రసార సమాప్తి.

42.02 మి (7140 కిలోసై)

మ॥ 12-30 హైద్రాబాద్ ఎ వలె, 2-10 శాస్త్రీయసంగీతం, కెమ్మంగుడి శ్రీ వాన అయ్యర్, 2-30 హైద్రాబాద్ ఎ వలె, 4-00ప్రసార సమాప్తి.

67.12 మి (4990 కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాద్ ఎ వలె, 6-30 గ్రామస్థుల కార్యక్రమము, ప్రకటనలు. వాతావరణము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము. దేశభక్తి గేయము దేశంకోసం పాత్రిత్రం, 7-30 వాద్య బృందము: విలయ విద్వాంసులు, 8-00 హైద్రాబాద్ ఎ వలె, 9-15 ఇండియా-చైనా భూకంపం, 9-30 హైద్రాబాద్ ఎ వలె, 10 00 సంగీతామృతం, 10.30 హైద్రాబాద్ ఎ వలె, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మి (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-33 ప్రసార విశేషాలు, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని: భజగోవిందశ్లోకాలు, 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 నేటిబాలోపం, 7-30 సంగీత కీర్తన, 7-30 అమర వాణి, 7-45 త్యాగరాజ కృతి సమాన్నాయము: ఎమ్ ఎస్, బాల సుబ్రహ్మణ్యశర్మ, 8-00 అం-వా, 8-15 దేశభక్తి గేయాలు, 8-30 పాలవెల్లి- పిల్లల కార్యక్రమము, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 నిఖిల్ బెనర్జీ: సితార్, 1-00 రంగవల్లి-స్త్రీలకార్యక్రమము, (హైద్రాబాద్ నుండి రిలే), 1-40 హిం-వా, 1-50తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-00 హైద్రాబాద్ వలె, 4.00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 గ్రామస్థుల కార్యక్రమము అదర్శ వ్యవసాయ కేంద్రము- కృషి, ప్రకటనలు, వాతావరణము, 7-00 తె-వా 7-15 గ్రామస్థుల కార్యక్రమము దేశభక్తి గేయము దేశంకోసం పాత్రిత్రం 7-30 పెసగంధిప్రోలు పెదమస్తాన్ సాహెబ్: క్లారినెట్, 8-00 రాణి రుద్రమదేవి సంగీత రూపకం రచన: కరుణశ్రీ 8-30 ఢిల్లీనుండిరిలే, 8-40 విజయ విద్వాంసులు, 8-55 ప్రస్తుతాంశము, 9-00 అం-వా, 9.15ఇండియా-చైనా భూకంపము, 9-30 ఢిల్లీ నుండి రిలే, 9-45 లలిత సంగీతం: ఎం-వి-వాగ్భూషణ, 10-00 విజయమూర్తి ఎమ్, 10-30 అం-వా, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

కేంద్ర రక్షణ మంత్రిగా శ్రీ విజయానందపట్నాయక్?

వాషింగ్టన్, మార్చి 22

ప్రస్తుతము పాకుతున్న భారత పార్లమెంటు సమావేశాలు ముగిసిన తర్వాత మే నెలలో కేంద్ర మంత్రివర్గ పునర్నిర్మాణము జరుగుతుందని యీ మార్పుల్లో ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ విజయానందపట్నాయక్ కేంద్ర రక్షణ మంత్రిగా నియమింపబడగలరని యిక్కడి వర్తితులు ఊహాగానవార్తలు ప్రచురిస్తున్నాయి.

వాషింగ్టన్ పోస్టువర్తిత విలేఖరి శ్రీ పట్నాయక్‌తో ఇంటర్వ్యూ జరిపి తన పత్రికకు అందజేసినవార్త ప్రకారము తాను కేంద్ర మంత్రి పదవికి వెళ్ళే విషయము నిర్ణయించుకోగలనని శ్రీ పట్నాయక్ అన్నట్లు తెలుస్తున్నది. వాషింగ్టన్‌లో భారత వైమానికదళము గురించిన వివరాలను శ్రీపట్నాయక్ చర్చిస్తుండడాన్నిబట్టి యిప్పుడే అయన ప్రధాని పై నికనలహాదారుగా ఢిల్లీలోనే ఎక్కువకాలము గడుపుతుండడాన్నిబట్టి శ్రీ పట్నాయక్ కేంద్ర రక్షణ మంత్రి కాగలరన్న భావము ఇక్కడి వర్తితుల వారికి కలిగింది.

క్రిస్టియన్ సైన్సు మానిటర్ పత్రిక ఢిల్లీ విలేఖరి కూడా ఒకవార్త పంపుతూ మేలో భారత మంత్రి మండలి పునర్నిర్మాణము జరిగి అప్పుడు శ్రీ పట్నాయక్ కేంద్ర రక్షణ మంత్రి కాగలరన్నట్లుగా వ్రాశాడు. ప్రస్తుత రక్షణమంత్రి శ్రీ వై. బి. చ్యవన్ మళ్లీ బొంబాయి రాష్ట్రానికి వెళ్ళగలరట.

వనపర్తి పాలిటెక్నిక్ వార్షికోత్సవం

వనపర్తి, మార్చి 22

ఈ నెల గడచినవారములో కృష్ణదేవరాయ పాలిటెక్నికు వార్షికవార్షికోత్సవము జరుపబడెను- శ్రీ కె-రామిరెడ్డి (ప్రిన్సిపాల్) అధ్యక్షత వహించిరి- శ్రీ జాఫర్ మోయుద్దీను (ఎగ్జిక్యూటివు ఇంజనీరు, రంగాపురం విద్యుత్) ముఖ్య అతిథిగా హాజరైరి.

తమ అధ్యక్షోపన్యాసములో శ్రీ కె- రామిరెడ్డి, పాలిటెక్నికు వార్షిక నివేదికను సమర్పించుచు, అందలి 4 వ్యక్తులకు ద్రవ్యసహాయము చేసి, స్కాలర్‌షిప్ మరియు హైద్రాబాదు బహుమతులనే రెండు భవనములు, మరి ఇంకా రెండు విద్యార్థి వసతి గృహములు నిర్మించబడినవని చెప్పిరి- ఈ పాలిటెక్నిక్ ఆంధ్రప్రదేశ్‌లో గొప్పదని చెప్పిరి-

తర్వాత శ్రీ జాఫర్ మోయుద్దీను మాట్లాడుచు, సాంకేతికవిద్య ప్రాముఖ్యమునువివరించుచు, ఇంజనీర్లు మరియు సాంకేతిక నిపుణుల కార్యభారము చేకూర్చుదయానికి ఎంతేని అవసరమని చెప్పిరి-

శ్రీ రామమోహన్ రెడ్డి, (విద్యార్థి సంఘ అధ్యక్షుడు) తొలుత విద్యార్థులకార్యకలాపాలను వివరించిరి.

శ్రీ రామమోహన్, (కార్యదర్శి) వందనముతో కార్యక్రమము ముగిసెను- ఆటలపోటీలలో గెలిచిన వారికి బహుమతులివ్వబడెను. విద్యార్థి బృందము వారిచే రెండు తెలుగువాట కము ప్రదర్శింపబడెను- (ప.వి)

కాంగో నుండి భారత దళంస్వదేశాగమనం

ఈ నెల 25 వ తేదీ సోమవారం నాడు

బొంబాయి, మార్చి 22

కాంగోలో సమితి అధీనాన పనిచేసిన 2వేల మంది భారతీయ సైనికాధికారులు, సైనికులు సోమవారము నాడు స్వదేశానికి వస్తున్నారు.

చిలార్డ్‌పీర్‌లో సోమవారం వారికి స్వాగత సన్మానసభ జరుగుతుంది- రక్షణమంత్రి శ్రీ చ్యవన్, బొంబాయి ముఖ్యమంత్రి శ్రీ కన్నంవార్, సమితి కార్యదర్శి ప్రతినిధి బ్రిగేడ్ స్టాఫ్, మేజరు జనరల్ లాండ్ ఎకిరన్టు హాజరవుతారు.

ఆందోలు తాలూకాలో కరదాకులేమందిమృతి

బచారంలో ఇద్దరి మృతి

(మా. వి)

జోగిపేట, మార్చి 22

బచారం గ్రామములో నేటి వరకు కలరాకు గురై ఇద్దరు మరణించినట్లు తెలుస్తున్నది. ఆందోలు తాలూకాలో ఇంతవరకు సుమారు 35 మంది మరణించారని వివిధ ప్రదేశాలనుండి వార్తలు వచ్చాయి.

లేఖిణి

స్వర్ణకారులకు తక్షణసహాయం

అయ్యా!

భారతప్రభుత్వము వారు ఇటీవల బంగారం విషయములో తీసుకొన్న చర్యలఫలితంగా బంగారానికి సంబంధించిన పరిశ్రమలు వృత్తులన్నీ స్థంభించిపోయాయి. తరతరాలుగా ఇదే వృత్తిని తమ జీవనోపాధిగా చేసుకొని బ్రతుకుచున్న అనేకవాది స్వర్ణకారుల జీవితాలకే ముప్పుతాటిల్లింది- ఇంతకాలముగా వీరు మరో ఉపవృత్తి దేన్ని ఆధారము చేసుకోకుండా దీన్నే సర్వస్వముగా నమ్ముకొని జీవితాలు సాగిస్తున్నారు. అలాంటి పరిస్థితిలో వీరి జీవితాలు దారుణపరిస్థితికి సమ్ముఖములేని స్థితికి దిగజారాయి. ఈ సమయములో వీరిని ఆదుకోకపోయినట్లయితే సమాజములోని ఒకేక వర్గము జాతి పడుచవలసియే ప్రమాదము ఉంది ఈ విషయాన్ని గుర్తించిన మన రాష్ట్ర ముఖ్యమంత్రి గారు డాక్టర్ శ్రీ నీలం సంజీవరెడ్డి తగిన సమయములో స్వర్ణకారులకు ఆర్థిక సహాయాన్ని చేసినందులకు మేమంతగానో కృతజ్ఞులం- అయితే వారు పెట్టిందించిన సహాయము కేవలం ఇంటనగరాలలోని స్వర్ణకారులకు మాత్రమే పరిమితమై వుంటుందని తెలియవస్తుంది. కేవలము రాజధానిలోని స్వర్ణకారులకు తలపెట్టిన సహాయాన్ని మిగతా అన్ని జిల్లాలలోని స్వర్ణకారులకు కూడా అందజేయగలరని ఆశిస్తున్నాము. ప్రభుత్వం వారు రాష్ట్రములోని ప్రతిగ్రామానికి ఈ సహాయము అందేటట్టుచూడగలరని అందుకోసము తగు ఏర్పాట్లు సన్నాహాలు జరుపగలరని ఆశిస్తున్నాము.

ఇట్లు

వి- పి- చారి

(ఎడిటర్ "శిల్పవీథి") కడప

ఆర్గనైజర్ ఆంధ్రప్రదేశ్ స్వర్ణకార మహాసభ

హైద్రాబాదు

21-8-1948

త్వరలో కెనెడి బెర్లిన్ సందర్శన

వాషింగ్టన్, మార్చి 22

అమెరికా అధ్యక్షుడు కెనెడి తాను త్వరలో జరుపనున్న ఐరోపా పర్యటనసందర్భముగా బెర్లిన్‌కు కూడా వెళ్ళనున్నట్లు నిన్న విలేఖరుల గోష్ఠిలో సూచన చేశాడు.

గత కొన్ని వారాల్లో రష్యా క్యూబానుండి 3వేల మంది సైనికుల్ని ఉపసంహరించినట్లు అమెరికాఅధికవాదేస్తున్నదని కూడా కెనెడి నిన్న తెలిపాడు. క్యూబాలో మొత్తం 17 వేల మంది రష్యాసైనికులున్నారు. వీరిలో చాలామందిని మార్చి మధ్యప్రాంతాల్లోగా ఉపసంహరిస్తానని ఫిబ్రవరిలో రష్యా ప్రకటించిన విషయంకూడా కెనెడి ప్రస్తావించాడు.

దక్షిణ కొరియాలో ప్రజాస్వామ్య పద్ధతుల్నాన్ని తిరిగి స్థాపించే విషయంలో ఏర్పడుతున్న రాజకీయ ప్రతిష్టంభనలను గురించి అమెరికా సన్నిహిత పరిశీలన జరుపుతున్నట్లు కూడా కెనెడి అన్నారు.

అణ్వస్త్ర నిషేధపు ఒప్పందంపై సంతకాలు జరిగే అవకాశాలు దేమీ లేవనీ అయితే సంతృప్తికర పరిష్కార సాధనకు అమెరికా కృషిచేస్తూనే ఉంటుందని కెనెడి ఒకవ్యాఖ్యానం చేశాడు.

భద్రాచలం యాత్రికులకు హెచ్చరిక

ఖమ్మం, మార్చి 22

మార్చినెల 31వతేదీ ఉగాది నుండి ఏప్రిల్ 8వ తేదీ వరకు జరుగు శ్రీరామనవమి ఉత్సవములకు భద్రాచలమువెళ్ళే యాత్రికు లందరు కలరా, మసూచికము సోకకుండా ఉండ గలందులకు భద్రాచలమునకు దరిమన్న ప్రతి అనుపత్రిలాను ఉచితముగా టీకాలు వేయించు కొనవలెనని కోరబడుతున్నది. భద్రాచలంలో కూడ టీకాలు వేయుటకు తగు ఏర్పాట్లు చేయబడ్డాయి.

రోదసిలోకి కాస్మోస్ 18 విడుదల

మాస్కో, మార్చి 12

మరొక సోవియట్ స్పుత్నిక్ కాస్మోస్ 18 నేడు రోదసిలోకివదలబడింది. ఇది 89.77 నిముషాలకుఒక పాలి భూమిచుట్టూ తిరుగుతుంది. యిది భూమికి దాదాపు 210 మైళ్ళ దూరములో కలదు.

నేడే చూడండి!

సువర్ణ ఫిలిమ్స్‌వారి:

మహాభారతం

(తెలుగు)

అంజలి

(థియేటర్ డీలక్స్) సికింద్రాబాద్

జనరల్ బజార్, ఫోన్: 74825.

మార్చి 28, 24, 26 తేదీలు 4 ఆటలు: ఉ॥ 10-30, 3-00, 6-30, 9-30.

27వ తేదీనుండి ప్రతిరోజు 3 ఆటలు:

రీగల్-హైద్రాబాద్.

రోజు 3 ఆటలు: 3-00, 6-30, 9-30

—ఉషా ఫిలిమ్స్ రిలీజ్

నేడే చూడండి

గృహస్థి

హిందీ

అతిశయద్భుతసాహసోపేతమైన కుటుంబ గాథాచిత్రము

ఎ జెమినీ పిక్చర్

నిర్మాత: ఎస్. ఎస్. వాసన్

దర్శకత్వం: కిషోర్ సాహు

సంభాషణలు: పండిట్ ముఖరంశర్మ

పాటలు: షకీల్ సంగీతం: రవి

ప్యాలెస్ హైద్రాబాద్ అజంతా (సికింద్రాబాద్)

ప్రతిరోజు 3 ఆటలు: 3-30, 6-30, 9-30

అడ్వాన్స్ బుకింగ్ ఉన్నత 3 తరగతులకు మరియు ఆటల సమయములలో

సికింద్రాబాద్ అజంతాటాకీసులో స్త్రీలకు ప్రత్యేక వసతి

నేటి రాత్రి — నేటి రాత్రి

ప్రేక్షకులు, పత్రికలు పొగడుచున్న మనోజ్ఞల సాంఘిక కథావస్తువు.

చిత్రాలయా సమర్పించు శ్రీధర్ వారి:

దిల్-ఏక్ మందిర్

తా: మీనాకుమారి, రాజేంద్రకుమార్, రాజ్‌కుమార్, మహమూద్, సుజాతోలె, మన్‌మోహన్ కృష్ణ.

సంగీతం: శంకర్ - జైకిషన్ పాటలు: శైలేంద్ర & హస్రత్ జైపురి

నౌరంగ్ హైద్రాబాద్ & ప్యారడైజ్ సికింద్రాబాద్

నేడు, రేపు 4 ఆటలు: 12-15, 3-30, 6-30, 9-30

సోమవారమునుండి 3 ఆటలు: 3-30, 6-30, 9-30.

నౌరంగ్‌లో ఉ॥ 11-00 నుండి 1-00 గం॥ మరియు ఆటల సమయముల ప్యారడైజ్‌లో ఆటల సమయములలో అడ్వాన్సు బుకింగ్.

మరియు ప్రకాష్ గుల్బర్గా గుల్జార్ బోరంగాబాద్

— చిత్రలోక్ విడుదల.

నేటి రాత్రి — నేటి రాత్రి

పక్షిరాజా వారి:

అగ్గిరాముడు

తెలుగు

నిర్మాత, దర్శకుడు: ఎస్. ఎం. శ్రీరాములు నాయుడు

తా॥ ఎన్. టి. రామారావు, భానుమతి, రేలంగి, శ్రీరాం

కమల్ - (హైద్రాబాద్)

ఆటలు: 3-30, 6-00, 9-30

21 వ సంయుక్త వారం!

జయంతి పిక్చర్స్ వారి:

శ్రీకృష్ణార్జున యుద్ధము తెలుగు

ప్రభాత్ - హైదరాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2.45, 6.15, 9.30

—విజయ విడుదల.

మెసర్స్ కల్వసూర్యనారాయణ

ఉస్మాన్ గంజ్ అండ్ కమీషన్ ఎజెంటు

ఫోన్ నెం 4412

హైదరాబాద్, మార్చి 23

(క్వింటల్ ధరలు)

(క్వింటల్ అంటే 100కిలోగ్రాములు)

పాలకులియ్యం	50-00 52-00
గుజ్జలు	52-00 54-00
నెం.1 సెంబర్లు	51-00 54-00
దొడ్డులియ్యం	49-00 51-00
బనగి	48-00 50-00
పానకరాంలు	51-00 54-00
బంగారుతీగెలు	65-00 66-00
గొట్టెలియ్యం	45-00 49-00
24 సెంబర్లు	67-00 69-00
ఎస్.టి.టి.లియ్యం	65-00 67-00
కొత్తపాంబర్లు	54-00 62-00
పాత పాంబర్లు	64-00 76-00
కుసుమలియ్యం	60-00 61-00
పచ్చకొన్నలు	82-00 88-00
చప్పకొన్నలు	28-00 89-00
తెల్లకొన్నలు	89-00 46-00
పసుపు	120-00 127-00
కందులు పెద్దవి	53-00 56-50
కందులు చిన్నవి	45-00 50-00
మినుములు	59-00 66-00
పెసలు	40-00 40-50
ఉలవలు	41-00 44-00
తెల్లం	26-00 28-50
మిరపకాయలు	48-00 58-00
చింతపండు	180-00 245-00
పుల్లిగడ్డ	40-00 70-00
యెల్లిగడ్డ	15-00 28-00
తెల్ల నువ్వులు	45-00 60-00
ఆముదాలు	85-00 106-00
ధనియాలు	54-00 56-80
కుసుమలు	44-00 55-00
ఇలాకిపల్కు పెద్దది	40-00 42-00
ఇలాకిపల్కు నం 1	91-00 92-00
జన్నిగోధుమలు	64-00 67-00
శర్బతిగోధుమలు	56-00 64-00
కందిపప్పు పెద్దది	50-00 61-00
కందిపప్పు చిన్నది.	70-00 72-00
పెసరపప్పు	62-00 64-00
మినుపపప్పు	52-00 54-00
పెసరపప్పు	88-00 90-00
పల్కు నూనె 10 కిలో	62-00 64-00
కల్నిపిండి	15-00 25-00
అనుములు	28-25 28-50
పత్తిగింజలు	88-00 89-00
	88-00 28-50

రాష్ట్రంలో ఆసుపత్రుల పరిస్థితుల విచారణకై సంఘం ఏర్పాటుకు అంగీకారం

హైదరాబాదు, మార్చి 22

అశాంతరపరిస్థితిదృష్ట్యా పలువురు డాక్టర్లు సేవల్లో పనిచేయడానికి సంసిద్ధులయినందున రాష్ట్రంలోఉన్న డాక్టర్లకొరత పెరిగిందని నేడు వైద్య మంత్రి శ్రీ శివరాజుప్రసాద్ తనశాఖ డిమాండ్లపై చర్చకు జవాబిస్తూ అన్నారు. 116కోట్ల వైద్యశాఖ డిమాండ్లను నేడు రాష్ట్రశాసనసభ ఆమోదించింది.

డాక్టర్లకొరత పెరిగినప్పటికీ సేవలకు అవసరమైన పరిస్థితుల్లో డాక్టర్లను అందించి అదుకోగలిగిన రాష్ట్రముగా ఆంధ్రప్రదేశ్ గర్వించవచ్చునని మంత్రి అన్నారు. అప్పుడే రెండు బృందాలు శిక్షణ పూర్తిచేసుకొని మిలిటరి సర్వీసులో చేరినట్లు ఆయన చెప్పారు.

వైద్య కళాశాలలనుండి వెళ్ళడిన డాక్టర్లు 85 శాతం మొదట ప్రభుత్వోద్యోగాల్లోనే చేరుతున్నట్లాయన తెలిపారు.

సేవల్ డెమోక్రాట్ల వాయిదా శ్రీ తెన్నేటి విశ్వనాథం మరికొందరు సభ్యులూ సూచించినమేరకు రాష్ట్రములో అసుపత్రుల పరిస్థితుల్ని విచారించడానికి ఒక కమిటీని నియమించేందుకు వైద్యమంత్రి అంగీకారము తెలిపారు.

మళూచివ్యాధివిషయంలో రెండో సారి టీకాలు వేయడాన్ని నిర్బంధించాలన్న ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు శ్రీ శివరాజుప్రసాదు తెలిపారు.

అంతకుముందు తర్వాత పాల్గొంటూ శ్రీ వి.వి.ఎల్. నారాయణ(స్వతంత్ర) మళూచి, మలేరియావంటి అంటువ్యాధుల నిరోధానికి ముందుగా జాగ్రత్తాచర్యలు తీసుకోవాలన్నారు. మెడికల్ హెల్త్‌శాఖల విలీనీకరణ ఉద్దేశాలను శ్రీ నాదిలాల గోపాలకృష్ణయ్య వ్యతిరేకించారు. ప్రభుత్వ సర్వీసులోఉన్న డాక్టర్లు ప్రయివేటు ప్రాక్టీసు చేయరాదని నిషేధించాలని కూడా ఆయన సూచించారు.

కృష్ణ దేవరాయాంధ్ర భాషా నిలయంలో వివేకానంద జయంతి

హైదరాబాద్, మార్చి 22

వివేకానందుడు కేవలం సర్వసంగ పరిత్యాగి అయిన సన్యాసికాదు. తన దేశంకోసం, తన జాతికోసం యావజ్జీవితాన్ని వినియోగించిన మహనీయుడు. నేను భారతీయుణ్ణి, భారత సంస్కృతి నాలోనిండి వుంది. అని మనం చెప్పుకోవటానికి భయపడే రోజుల్లో మన ఆర్ష సంస్కృతిని పునరుద్ధరించిన యుగపురుషుడు, మన మతంయొక్క ఆధ్యాత్మిక సంపన్న తను ప్రపంచం నలుమూలలా చాటిన మేధావి. అని శ్రీ వివేకానందునికి తోహాదులర్పిస్తూ శ్రీ తెన్నేటి విశ్వనాథం ప్రసంగించారు.

వివేకానంద శతజయంత్యుత్సవం సందర్భంలో శ్రీకృష్ణ దేవరాయ ఆంధ్ర భాషానిలయంలో జరిగిన సభకు అధ్యక్షతవహిస్తూ శ్రీ విశ్వనాథం నేటి క్లిష్ట పరిస్థితులలో ప్రపంచ శాంతికి వివేకానందుని ఉపదేశాల్ని అనుసరించటమే కర్తవ్యమని అన్నారు.

డా॥ దిగవర్ల వెంకటావధాని వర్ణిస్తూ మన భారతదేశములోనే మన సంస్కృతి వైదిక ధర్మం మరుగు పడిపోతున్న దుర్దినాలలో మనలను మేల్కొల్పి వైతన్యాన్ని కలుగజేసిన యుగపురుషులు శ్రీరామకృష్ణ పరమహంస శ్రీ వివేకానందులు రామకృష్ణుడు ఒక సూర్య బింబమైతే ఆ బ్రహ్మాండమైన సూర్య బింబంనుంచీ ప్రపంచంఅంతటా వ్యాపించిన కాంతి పుంజం వివేకానందుడు, రామకృష్ణుడు పరిమళభరితమైన కుసుమం. ఆ కుసుమం నుండి నలుదిశలా వ్యాపించిన పరిమళము వివేకానందుడు. మనజాతికి వైదిక పునరుద్ధరణకి పిరికివుపురూ చేసిన కృషి అపర్యాప్తమైనదన్నారు.

శ్రీ సి. హెచ్. కృష్ణారావు వివేకానందుని అసాధారణమైన మేధావిగా పేర్కొన్నారు.

శ్రీ నాదిలాల గోపాలకృష్ణయ్య నేడు మనదేశం చిక్కుకొనివున్న భీకర పరిస్థితులలో ప్రతి యువకుడూ వివేకానందుని ఆదర్శంగా పెట్టుకొని ఆయన ఉపదేశాల్ని ఆచరణలో పెట్టుటయే తమ కర్తవ్యంగా భావించాలని అన్నారు.

తరువాత డా॥ రామాచారిమాట్లాడుతూ వివేకానందస్వామి కేవలము పారమార్థిక చింతనేకాక, దేశదేశ వంశీయులనీ, స్వదేశీయులు ప్రగతిని గూర్చియు భారతీయులు ఆలోచించవలసినవిషయముందని చెప్పారన్నారు. ఆధ్యాత్మిక చింతనతో వివిధ రంగములు

అరిత్తు, చిత్త స్థయిర్యము, ఆత్మవిశ్వాసము నిరంతర అభ్యసనాలతో కృషి పట్ల ప్రతి భారతీయుడు గూడ

అందుకుని అవకాశముందని చెప్పారు. నిలయ కార్యదర్శి శ్రీ నిశల్ వందన సమర్పణ చేశారు.

గోలకొండ పత్రిక

చందా రేట్లు

సంవత్సరమునకు	...	రు 27/-
అర్ధ సంవత్సరమునకు	...	రు 14/-
మూడు నెలలకు	...	రు. 7/-
ఒక పత్రిక వెల		7 నయా పైసలు.

మూడు నెలలకు తక్కువ కాలము చందా తీసుకొనబడదు.

మేనేజరు.

నేటి రాత్రి నేటి రాత్రి

కర్త అనురాగానికి తండ్రి ప్రేమకు పాత్రురాలైన ఆదర్శ యువతి గాథా చిత్రరి



పాటలు: ఎ. వేణుగోపాల్ (హైదరాబాద్)

శా॥ సావిత్రి, శివాజీగణేశన్, ఎస్. వి. రంగారావు, నాగయ్య, బాలయ్య, టి. ఆర్. రామచంద్రన్, సుందరీబాయి, శాంతి మొ॥

నేడే చూచి ఆనందించండి

సాగర్ -హైదరాబాద్ అలంకార్ -సికింద్రాబాద్

రోజూ 3 ఆటలు: 2-45, 6-15, 9-30 గం॥ లకు

తప్పక చూడండి!

18 వ వారం

జూపిటర్ పిక్చర్స్:

వాల్మీకి

(తెలుగు)

దర్శకత్వం సి. ఎస్. రావు

సంగీతం: ఘంటసాల

రాహత్ మహల్

ముషీరాబాద్, హైదరాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30.

—ఈస్టిండియా విడుదల.

నేడు, రేపు

ఉ॥ 11-30 గం.

ఉదయం ఆటలు:

వి. వి. ఎమ్స్:

సంగం

(తెలుగు)

శా॥ వైజయంతిమాల. అంజలి ఎస్. టి. రామారావు

ప్రభాత్

(హైదరాబాద్)

(BAHAR)

నేడే చూడండి! నేడే చూడండి!

గెహరాదాగ్

శా॥ రాజేంద్రకుమార్, మాలాసిన్హా, ఉషాకిరన్, మదన్‌పురి, మన్‌మోహన్‌కృష్ణ, లలితాపావర్, సుందర్, టున్‌టున్, రాగిణి.

నిర్మాత మరియు దర్శకుడు: ఓ. పి. రల్హాన్. సంగీతం: రవి. పాటలు: షకీల్. సంభాషణలు: హసన్‌రజ్వీ.

జమ్‌ఖుద్ మహల్ (పూర్తి ఎయిర్ కండిషన్డు, హైదరాబాద్) ఉ॥ 10-30 నుండి 12-30 మరియు ఆటల సమయములలో అడ్వాన్సు బుకింగ్.

ప్రకాష్ మంగల్ హాట్

మనోహర్ సికింద్రాబాద్

అడ్వాన్సు బుకింగ్: ఆటల సమయములలో మాత్రమే రెండు థియేటర్లలోను స్త్రీలకు ప్రత్యేక వసతి గలదు.

అన్ని థియేటర్లలో నేడు, రేపు 4 ఆటలు: 12-30, 3-30. 6-30, 9-30 గం॥

త్వరలో విడుదల: రీగల్ - వరంగల్

ఉచిత ప్రవేశములు లేవు.

RALHAN PRODUCTIONS

జ్ఞాపకముంచుకోతగిన కొత్త పేరు.

—శ్రీ బాలాజీ పిక్చర్స్ విడుదల.

Edited printed and pblished by N. Nrothm Reddy M. A
tor the GolkondaPublication Ltd at Golkonda
Printing Press Hyderabad (A. P.)

నోటిఫికేషన్

జిల్లాపరిషత్తు- మహబూబ్ నగర్

మహబూబ్‌నగర్ జిల్లాపరిషత్ మరియు పంచాయతి సమితుల అధికారములో యున్న ప్రాంతములలో పనిచేయుటకు, అర్హతగల అభ్యర్థుల నుండి ఈ దిగువ సదహరించిన ఉద్యోగములకు 31-3-1969 తేదీలోగా దరఖాస్తులు కోరబడుచున్నవి. ఉద్యోగమునకు దరఖాస్తులు పంపు అభ్యర్థులు తెలంగాణా ప్రాంతములో 15 సం॥ లు నివాసముగల (ములికి) సర్టిఫికేటు పొందవలయును. దరఖాస్తుదారులు జిల్లాపరిషత్తు కార్యాలయములో, డిస్ట్రిక్టు సెలక్షన్ కమిటీముందు 15-4-1969 ఉదయము 10 గంటలకు తమ స్వంతఖర్చులతో ఇంటర్వ్యూకు హాజరు కావలెను. దరఖాస్తులు తెల్ల కాగితము మీద ఈ క్రింది సమాచారాలతో పంపుకోవలెను.

1. దరఖాస్తుదారు పూర్తి పేరు.
2. తండ్రి లేక సంరక్షకుని పేరు.
3. ప్రస్తుతపు చిరునామా.
4. శాశ్వత చిరునామా.
5. పుట్టిన తేది .... స్థలము.
6. విద్యార్హతలు- విద్యాసంస్థలు- దానిలో చదివిన వివరములు.
7. ఇదివరకే పుద్యోగము చేసియున్న- దాని వివరములు.
8. ఇప్పుడు ఏ ఉద్యోగమునకు దరఖాస్తుచేసినది.
9. దరఖాస్తుదారు సంతకము.

అభ్యర్థులు తమ దరఖాస్తులను మహబూబ్‌నగరం జిల్లాపరిషత్తు సెక్రటరీగారికి పంపవలెను. యోగ్యతా పత్రములు జాబితా అటెస్టుచేయించి పంపవలెను, ఒరిజినల్ సర్టిఫికేట్లు వెంట తేవలెను. మహబూబ్‌నగర్ జిల్లా పరిషత్తు ఫండునకు ప్రతిదరఖాస్తుదారు రూ. 5/- అయిదు రూపాయలు రుసుము ప్రభుత్వఖజానాలో తెల్లరిచీటీలవారా దరఖాస్తుతో జతపరచవలయును. రుసుము మనియార్డరుద్వారా అంగీకరింపబడదు. షెడ్యూలు కులములకు చెందకపడిన జాతులకు చెందిన అభ్యర్థులు ఫీజు చెల్లించవలసరములేదు. అట్టి అభ్యర్థులు యిందుకు సంబంధించిన సర్టిఫికేటును జాలుజా తహశీల్దారు వద్ద నుండి పొంది తమ దరఖాస్తుతోపాటు దాఖలుచేయవలెను.

2. వయస్సు 15-4-1969 తేది నాటికి 18 సం॥ లకు పైన 30 సం॥ లకు మించకుండా ఉండవలెను.
3. ట్రయిన్‌డ్ అభ్యర్థులు లభించనియెడల ట్రయినింగు లేనివారికి అవకాశము యివ్వబడును.

పరున సంఖ్య	పద్దతి పేరు	వేతనపు స్కేలు	అంతరా ఖాళీలసంఖ్య	కనీస విద్యా యోగ్యతలు
1	2	3	4	5
1.	లోయర్ డివిజన్ గుమాస్తాలు	రు. 60 నుండి 150	14	హైస్. ఎస్. సి. లేక సమానపరీక్ష పాసైన చేయఇతివారు రెండు నెలలు ట్రయినింగు పొందవలెను. ట్రయినింగు కాలములో నెల 1 కి రూ. 35/- స్టయి ఫండు యివ్వబడును.
2.	సీడుస్టోరుగుమాస్తాలు	రు. 60 నుండి 150	20	హైస్. ఎస్. సి. లేక సమానపరీక్షలో ఉత్తీర్ణులై వుండవలెను. పాసైన చేయఇతివారు మొదట రూ. 500/- నగదు మరియు ఇద్దరు పెద్ద మనుష్యులు ఒక్కొక్కరు రూ. 500/- లకు సెక్యూరిటీ యివ్వవలెను.
3.	పైపిస్టులు	రు. 80 నుండి 150	15	హైస్. ఎస్. సి. లేక సమానపరీక్ష మరియు లోవర్ గ్రేడు లేక హాయ్యర్ గ్రేడు పైప్ రైటింగు ప్యాసై వుండవలయును.
4.	టైపో పైపిస్టులు	రు. 80 నుండి 150 టైపో అలవెన్సు	2	హైస్. ఎస్. సి. లేక సమానపరీక్ష మరియు లోవర్ గ్రేడు లేక హాయ్యర్ గ్రేడు షార్ట్‌హ్యాండ్ పరీక్ష ప్యాసై వుండవలెను.
5.	గ్రామ సేవికలు (స్త్రీలు)	రు. 80 నుండి 150	8	హైస్. ఎస్. సి. లేదా సమానపరీక్ష ప్యాసై వుండవలెను. మరియు 8 వ ఫారము ప్యాసై గుర్తించిన సంస్థలో చేతివృత్తుల శిక్షణపొందిన వారి దరఖాస్తులు కూడ పరిశీలించబడును. పాసైన చేయఇతివారు ఒక సంవత్సర కాలము ట్రయినింగుకు పంపినప్పుడు పోవలెను. ట్రయినింగు కాలములో నెల 1 కి రూ. 65/- స్టయి ఫండు యివ్వబడుతుము.
6.	మెటర్నటీ అసిస్టెంట్లు	రు. 80 నుండి 150 మరియు ఇతర అలవెన్సులు	18	8 వ తరగతి ప్యాసై అర్డిలరీ నర్సు మరియు మంత్రసానుల శిక్షణ పొంది కృతార్థత సర్టిఫికేటు ఉండవలెను.
7.	కాంపౌండర్లు	రు. 80 నుండి 150 ఇతర అలవెన్సులు	8	కాంపౌండరు శిక్షణపొంది కృతార్థత సర్టిఫికేటు ఉండవలెను.
8.	డ్రైవర్లు	రు. 70 నుండి 100	8	డ్రైవింగ్ లైసెన్సు పొందియుండవలెను.
9.	పెయింట్రుగ్రాడ్యుయేట్లు 1. కెమిస్ట్రీ, ఫిజిక్స్, బోటనీ, జువాలజీ	రు. 180నుండి 250	12	
	2. పెయింట్ కెక్కులు	రు. 180నుండి 250	12	
	3. పెయింట్ బిట్ కేడర్	రు. 180నుండి 250	6	
	4. పోషల్ ప్లడిన్	రు. 180నుండి 250	6	
10.	గ్రేడు 'II' తెలుగు పండిట్ ట్రెయిన్డు	రు. 80 నుండి 150	10	మేయిన్ తెలుగు లేదా వి. ఓ. ఎల్.
11.	పెయింట్రు హైయర్ గ్రేడు	రు. 65 నుండి 95	115	III ఫారము లేక VIII తరగతి కృతార్థులై ఉపాధ్యాయ శిక్షణింగులో ఉత్తీర్ణులై యుండవలెను. H. S. C., S. S. L. C. లేక P. U. C. లేక B. A. పాసైన్డు వారుకూడ, ట్రెయిన్‌డ్‌వారు లేని పక్షమున తీసుకొనబడుదురు.
12.	మాన్యుల్ ఇన్‌స్ట్రక్టర్లు	రు. 80 నుండి 150	2	హైస్. ఎస్. సి. లేదా సమానపరీక్ష మరియు మాన్యుల్ ట్రెయినింగు సర్టిఫికేటు పొందియుండవలెను.
13.	వేవింగ్ ఇన్‌స్ట్రక్టర్లు (స్కూళ్ళలో పని చేయుటకు)	రు. 80 నుండి 150	1	హైస్. ఎస్. సి. మరియు వేవింగులో లోవర్ గ్రేడు ప్యాసై వుండవలెను. గుర్తింపబడిన సంస్థనుండి సర్టిఫికేటు పొంది యుండవలెను.
14.	టైలరింగ్ ఇన్‌స్ట్రక్టరు	రు. 80 నుండి 150	1	III ఫారము లేక VIII క్లాసు ఉత్తీర్ణులై ప్రభుత్వ టెక్నికలు ఉపాధ్యాయ లోయర్ గ్రేడు సర్టిఫికేటు పొంది యుండవలెను.
15.	ఫీల్డు అసిస్టెంటు	రు. 65 నుండి 95	1	III ఫారము లేక VIII క్లాసు ఉత్తీర్ణులై వ్యవసాయమునందు ప్రభుత్వ డిప్లొమా కలిగివుండవలెను.

(సం॥) కె. కొండారెడ్డి.
కార్యదర్శి.